చైనా దండయాత్ర

కె. శివరామ్

"మిస్టర్ యువరాజ్! మీకు తెలిసే వుంటుందనుకుంటాను" అన్నాడు స్పెషల్ బ్రాంచ్ డైరెక్టర్, బడోద్కర్.

"ఏమిటి?" అడిగాడు డిటెక్టివ్ యువరాజ్.

"దిగ్విజయాన్ని ఎత్తుకెళ్ళడానికి కుట్ర జరుగుతూంది" అన్నాడు రక్షణ మంత్రి.

"దిగ్విజయం ఎవరు?"

"దిగ్విజయం సైనిక రంగంలో బ్రిగేడియర్ గా పనిచేసి రిటైర్ అయ్యాడు. యుద్ధరంగంలో సమయానుకూలంగా వ్యూహాలుపన్ని శత్రువులను ఛేదించడంలో గొప్ప నేర్పరి."

"ఆయనను ఎత్తుకెళ్ళడానికి కుట్ర జరుగుతూందని మీకెలా తెల్సు?" అనడిగాడు అసిస్టెంట్ సూరి.

"మా సీక్రెట్ బ్రాంచ్ ఏజెంట్లు పసిగట్టారు."

"ఎలాగు? ఎవరు?"

"మా బ్రాంచిలో ఆరితేరిన వాడైన జగదీష్ దిగ్విజయం వద్ద డ్రైవరుగా చేరాడు. చాలా సీక్రెట్ గా వుంటున్నాడు" అన్నాడు బడోద్కర్.

"జగదీష్ తెల్సుకున్న విషయాలను వివరంగా చెప్పండి" అనడిగాడు యువరాజ్.

"మాకు జగదీష్ రిపోర్టులు పంపివున్నాడు. ఆ రిపోర్టుల ప్రకారం జగదీష్ ఎందుకనో అనుమానించాడు. అనుమానం ధృవపడింది. వెంటనే దిగ్విజయం వద్ద డ్రైవరుగా చేరాడు. డ్రైవరుగా వుంటూ దిగ్విజయాన్ని కాపాడుకుంటూ ఇంకా విషయాలను సేకరిస్తున్నాడు."

"స్పెషల్ బ్రాంచ్ ఏజెంట్ తెలియచేశాడన్న మాట! కారణం లేనిదే చెప్పి వుండడు" అన్నాడు యువరాజ్.

"దిగ్విజయాన్ని ఎత్తుకెళ్ళడానికి ఎవరు కుట్ర పన్నుతున్నారో తెల్సుకోవాలి. ఈ విషయంలో ఎంత ఉన్నతాధికారికి ప్రమేయమున్నా బంధించి తీరాలి" అన్నాడు మంత్రి.

"కుట్రదారులెవరో తెల్సుకోవడానికి ప్రయత్నించలేదా?"

"ప్రయత్నం కొనసాగుతూంది. ఆ వ్యక్తులెవరో అంతు పట్టలేదు. చాలా గుంభనంగా శత్రువులు తమ కార్యకలాపాలను సాగిస్తూ వస్తున్నారు. ఆచూకీ అందడం లేదు" చెప్పాడు ఐ. జి.

"కొంతకాలం పాటు దిగ్విజయాన్ని అజ్ఞాతంగా వుంచితే?"

"అందు కతడు ఒప్పుకోవడంలేదు. పోలీస్ బలగం ఇంత వుండి మనదేశంలో విదేశకుట్రదారులను బంధించ నందుకు కేకలేస్తున్నాడు."

"దిగ్విజయాన్ని తను జాగ్రత్తలో వుంచడానికి యత్నిస్తే ఆయన మామీద కారాలుమిరియాలు నూరు తున్నాడు. అదీ నిజమే! దిగ్విజయంలాటి వ్యక్తులు దేశానికి అవసరం. ఆయన వ్యూహాలు యుద్ధరంగంలో అపజయం ఎరగవు. అటువంటి వ్యక్తిని కాపాడుకునే బాధ్యత మన పైన వుంది. ఆయన స్వభావం ఎలావున్నా, ఆయన మన మాట ఖాతరు చేయనప్పటికీ కాపాడుకోవాలి. అందుకు మీరూ రంగంలోకి దిగి కుట్రదారులెవరో తెల్సుకుని బంధించండి. దిగ్విజయాన్ని భారతదేశం వదలి వెళ్ళ కుండా చూడండి" అని హోం మంత్రి చెప్పాడు.

"అవును మిస్టర్ యువరాజ్! దిగ్విజయాన్ని ఎత్తు కెళ్ళడానికి ఎవరో ప్రయత్నిస్తున్నారు అని మా ఏజెంట్లు తెల్సుకున్నారేగానీ ఎవరు, ఎందుకు అంతుచిక్కలేదు' ఇందులో జగదీష్ పంపిన రిపోర్టులు వున్నవి" అనంటూ బడోద్కర్ ఒక ఫైలుని అందించాడు. యువరాజ్ దానిని అందుకున్నాడు.

ఆ ఫైలుని అటు యిటు తిరిగేశాడు. "నా శాయ శక్తులా ప్రయత్నిస్తాను" అన్నాడు యువరాజ్.

"ఎలాగైనా మీరు కుట్రదారులను బంధించి దిగ్వి జయాన్ని అపహరించబడకుండా కాపాడండి. జయం కలుగుగాక!" అనంటూ రక్షణ మంత్రి లేచాడు. అందరూ లేచారు.

యువరాజ్ వారివద్ద శెలవు పుచ్చుకుని బయటకి

నడిచాడు.

2

"మిస్టర్ యువరాజ్! దిగ్విజయం కారు డ్రైవరైన జగదీష్‌ని ఎవరో బంధించి అక్కడ కాపలావున్న పోలీసులను పడగొట్టి, దిగ్విజయాన్ని ఒక ఫియట్ కారులో ఎత్తుకెళ్ళున్నారు. ఆ సమయానికి క్రిందపడ్డ పోలీసులు లేచివచ్చి మాకు విషయం చెప్పారు. పోలీసు జీపులు, వ్యానులు ఫియట్‌ని తరుముకుంటూ వెళ్ళు తున్నవి. దిగ్విజయాన్ని దుండగారులు ఎలా తీసుకెళ్ళి పోతారో తెలియడంలేదు. ఈలోపు ఏదైనా అపాయం సంభవించుకుందేమో అనుమానంగా వుంది. వీలైతే మీరూ రండి" అని ఫోన్‌లో వినబడింది.

టెలిఫోన్‌లో ఎవరు చెప్పారో యువరాజ్ అడగ లేదు.

"ఇపుడు ఫియట్ ఎటు వెళ్ళుతూంది?" అనడిగాడు యువరాజ్ ఆదుర్దాగా.

"నగరం దాటబోతూందట! ఇప్పుడే మెస్సేజ్ అందింది" అని వినబడింది. యువరాజ్ రిసీవర్ని ఫోన్ మీద పెట్టేశాడు.

"సూరీ, క్విక్!" అంటూ ఒక్కంగలో బయటకు వచ్చాడు. సూరి యువరాజ్ వెనుకాలే బయటకు వచ్చాడు. ఆ ఇద్దరు డిటెక్టివ్‌లు ఆదరాబాదరా సిట్రన్ కారెక్కారు.

సిట్రన్ కారు చక్రాలు గ్రౌండ్‌గా తిరుగుతున్నాయి. ట్రాఫిక్ సిగ్నల్సును ఉల్లంఘించింది. చాలా జీపు కార్లు హారన్ పెట్టుతూ వెళ్ళుతున్నవి.

సిట్రన్ కారు జీపులను ఓవర్ టేక్ చేయడం ప్రారం

భించింది. యువరాజ్ తన దృష్టినంతా స్టీరింగ్ మీద లగ్న పరిచి వున్నాడు. సిత్రన్ యువరాజ్ చేతిలో అల్లల్లాడి పోతూంది.

పట్టపగలు ఒకవ్యక్తిని అనామతుగా ఎత్తుకెళ్ళడానికి ఎంత ధైర్యముండాలి? ఆ వ్యక్తులెవరు? ఏ దేశస్థులు? దిగ్విజయంతో అంత అవసరం ఎవరికి? అలా ఎత్తుకెళ్ళితే దిగ్విజయం వ్యూహాలు పన్నుతాడని ఎలా నమ్మారు?

అసలు ఇంతమంది పోలీసులను, జీపులను ఎలా తప్పించుకుంటారు? యువరాజుకు అంతుపట్టలేదు. సిత్రన్ పరుగులు తీస్తూంది.

అల్లంత దూరంలో దిగ్విజయం వున్న ఫియట్ కారు దూసుకువెళ్ళుతూంది. చెట్లమధ్య మినుక్, మినుక్ మంటూ ఫియట్ కారు కనబడుతూంది. ఇక కొద్దిసేపటిలో సిత్రన్ ఫియట్ ని ఓవర్ టేక్ చేయవచ్చని యువరాజ్ అనుకుని ఆక్సిలేటర్ ని మరింత గట్టిగా అదిమాడు. ఆశ్చర్యం—

ఎక్కడ నుండో ఒక హెలికాప్టర్ వచ్చింది. యువరాజ్ నూరీలు యిద్దరూ ఆ హెలికాప్టర్ ని చూచి ఆశ్చర్యచకితులయ్యారు.

హోరు పెట్టుకుంటూ వచ్చిన హెలికాప్టర్ ఫియట్ మీద ఎగురుతూంది. ఫియట్ కారుకు తిన్నగా గగనంలో ఎగురుతూ కారుతో బాటు ప్రయాణిస్తూందా హెలికాప్టర్.

సిత్రన్ లో వున్న డిటెక్టివ్ లిద్దరూ వూపిరి వుగ్గపట్టుకొని చూస్తున్నారు.

హెలికాప్టర్ లో నుండి నాలుగు కొక్కాలు దిగడం ప్రారంభించాయి. ఫియట్ కారు వేగం తగ్గలేదు. హెలికాప్టర్ వేగమూ తగ్గలేదు. ఆ రెండు వేగంగా

ప్రయాణిస్తూనే వున్నవి.

దిగిన నాలుగు కొక్కాలు ఫియట్ కారు_నాలుగు డోర్లకు తగులుకున్నవి. పట్టుకున్నవి. అంతే__

ఫియట్ కారు అలాగ్గా పైకిలేచింది.!

యువరాజ్ సూరీల ఆశ్చర్యానికి అంతులేదు.

గ్రద్ద కోడిపిల్లను తన్నుకుని వెళ్ళు విధంగా, హెలికాప్టర్ ఫియట్ కారుని తన్నుకుని ఎత్తుకెళ్ళిపోతూంది.

ఆ దృశ్యాన్ని డిటెక్టివ్ లిద్దరూ చూస్తూ విస్తుపోయారు.

యువరాజ్ తన సిత్రన్ కారుని ఆపాడు. క్రిందకు దిగాడు. సూరికూడా దిగాడు.

హెలికాప్టర్ ఫియట్ కారుని గగనంలో తీసుకెళ్ళడం చూస్తూ నిలబడ్డారు. ఏం చేయాలో అంతుపట్టడంలేదు. కొంత దూరంలో చిన్న కొండ వుంది. హెలికాప్టర్ ఆ కొండను దాటుకుందంటే కంటికి కనబడదు. ఏం చేయాలి? ఆలోచిస్తున్నాడు యువరాజ్.

పోలీస్ జీపులు, వ్యానులుకూడా అక్కడకు చేరుకున్నవి. అందరూ దిగి ఆశ్చర్యంగా తిలకిస్తూ నిలబడ్డారు. ఒక హెలికాప్టర్, ఫియట్ కారుని అలాగ్గా గగనంలో ఎత్తుకెళ్ళడం విచిత్రంగా వుంది అందరికీ.

ఆ ప్రదేశం జీపులతోను, పోలీసులతోను కిటకిటలాడిపోయింది.

"మిష్టర్ ధనార్జనరావ్? వెంటనే మీ రెళ్ళి వైమానిక దళానికి రిపోర్టు ఇవ్వండి" అన్నాడు యువరాజ్.

"అలాగే" అనంటూ ధనార్జనరావ్ తన జీపు వద్దకు పరుగెత్తాడు.

"నాకు నమ్మకం లేదుసార్! శత్రువులు ఇంత పకడ్బందీగా చేస్తున్నారంటే విమాన దళాలకు శత్రువులు

చిక్కారు” అన్నాడు సూరి.

“నాకా విషయం తెల్సు సూరి! ప్రయత్నం చేయాలి.”

“ఇప్పుడు హెలికాప్టర్ ఎటు వెళ్ళుతుందంటారు?”

“ఆ కొండను దాటుకున్న తరవాత_సముద్రముంది. సముద్రంలో శత్రువులు ఏం చేసి వుంటారో?” అనంటూ యువరాజ్, “సూరీ! మన బైనాక్యులర్స్ పట్టుకురా!” అనంటూ ముందుకు కదిలాడు.

యువరాజ్ సూరీలు గబగబా ఆ కొండను ఎక్కారు. శిఖరంమీద నిలబడ్డారు. తమ బైనాక్యులర్స్ పెట్టుకుని సముద్రంవైపు చూడడం ప్రారంభించారు.

హెలికాప్టర్ దూరదర్శినికి అందడంలేదు. ఏమయిందది? ఎటు వెళ్ళి వుంటుంది? యువరాజ్ సూరీలు బైనాక్యులర్స్ పెట్టుకుని సముద్రంమీద, గగనంలోను గాలిస్తున్నారు.

సముద్రపుటలలు, కనబడుతున్నవి. గగనంలో మేఘాలు గోచరిస్తున్నవి. హెలికాప్టర్ ఎటు వెళ్ళినది అంతు చిక్కలేదు.

హెలికాప్టర్, దానికి తగులుకున్న ఫియట్ కారు సముద్రంమీద ఎలా మాయమయి వుంటాయి? ఏమయి వుంటుంది? సముద్రంలో మరేదైనా విమాన ముందా? లేక జలాంతర్గామి వుందా? ఫియట్ కారులోని దిగ్విజయం_విమానంలోకో, జలాంతర్గామిలోకో బదిలీ అయివుంటే ఫియట్ కారును శత్రువులు ఏంచేసివుంటారు? సముద్రంలో ముంచేసి వుంటారు. అయితే హెలికాప్టర్‌?

హెలికాప్టర్ని ముంచేసి వుంటారేమో??

3

“అవమానం! మన దేశంలో ఇంతటి ఘోర అవమానం మరెప్పుడూ జరిగివుండదు. దిగ్విజయాన్ని ఎత్తుకెళ్ళుతారని తెల్సీ, మనం అతనిని కాపాడుకోలేకపోయాం. అంతా మనలోని అసమర్థత. అధికారాలెందుకు? పదవులెందుకు? దిగ్విజయాన్ని ఎవరు ఎత్తుకెళ్ళారు? ఏ దేశీయులు? వెంటనే తెల్సుకోవాలి. దిగ్విజయాన్ని విడిపించుకుని తీసుకురావాలి” అని గర్జించాడు హోం మంత్రి.

హోం మంత్రి కెదురుగా భారతదేశ ఉన్నతాధికారులు ఆసీనులై వున్నారు. అందరూ చిన్నబుచ్చుకుని వున్నారు. స్పెషల్ బ్రాంచ్ డైరెక్టర్ బడోద్కర్, రక్షణ మంత్రి, ఇంకా ఇతర అధికారులు వున్నారు.

డిటెక్టివ్ యువరాజ్, సూరీలూ వున్నారు!

సీక్రెట్ బ్రాంచ్ ఏజెంట్ జగదీష్ కూడా వారిలో వున్నాడు!

“ఆవేశపడకండి. జయాపజయాలు కల్గడం సహజం. శత్రువులు వుద్దేశపూర్వకంగా పథకాలు వేసి దిగ్విజయాన్ని అపహరించుకు వెళ్ళారు. అంతమాత్రంచేత భారతదేశం అసమర్థతవ లోనుకాదు” చెప్పాడు బడోద్కర్.

“మన అసమర్థత కళ్ళకుకట్టినట్టు కనబడుతూంది. దిగ్విజయం మనదేశానికి ఎంత అవసరమో మీ అందరకూ తెల్సు. చైనా, పాకిస్తానులు మన సరిహద్దులో పొంచి వున్నవి. ఏ క్షణాన్నైనా యుద్ధం రావచ్చు. అటువంటి యుద్ధమే సంభవిస్తే దిగ్విజయం వ్యూహాలు మన కవసరం. సైనిక బలంకంటె, వ్యూహాల నేర్పు సమరరంగంలో అత్యావశ్యకం! వ్యూహాలు పన్నడంలో అఖండుడైన దిగ్వి

జయాన్ని శత్రువులు ఎత్తుకెళ్ళిపోయారు. అతనిని ఎత్తుకెళ్ళడానికి కుట్ర జరుగుతూందని మీ కందరకూ తెల్సు. ఎందుకు కాపాడలేకపోయారు? చెప్పుకోడానికి సిగ్గుచేటు!'' రుసరుసలాడిపోయాడు హోం మంత్రి.

''అయినదేదో అయిపోయింది. దిగ్విజయాన్ని ఎవరు ఎత్తుకెళ్ళారు? ఏ దేశస్థులు? దిగ్విజయాన్ని ఎక్కడ దాచి వుంటారు? ఆయనను ఎలా మనం విడిపించుకుని తెచ్చుకోవడం?'' అనడిగాడు రక్షణ మంత్రి.

''దిగ్విజయం వ్యూహాలు పన్నడంలో ఆరితేరినవాడు. ఏ దేశసులకు అవసరం?'' అడిగాడు బడ్జోద్కర్.

''అరబ్ దేశాలకు ఇజ్రేల్ కు యుద్ధం సాగుతూంది. ఇండియామీద యుద్ధం చేయడానికి పాకిస్తాన్, చైనాలు సిద్ధంగా వున్నవి. రష్యా, చైనాలు ఏ క్షణానైనా యుద్ధానికి తలపడడానికి తయారుగావున్నవి. గనక దిగ్విజయాన్ని ఎత్తుకెళ్ళడానికి చాలామందికి అవకాశముంది'' అనన్నాడు హోం మంత్రి.

''మిస్టర్ జగదీష్ మీ అనుమానం చెప్పండి,'' అనడిగాడు డిటెక్టివ్ యువరాజ్.

''నా అనుమానం అంటే- నాకు లభించిన నిదర్శనల ప్రకారం రష్యన్లు అయివుండాలని! ఎందుకంటే శత్రువులు రష్యన్ భాషలో మాట్లాడుకోవడం విన్నాను. రష్యన్ భాషలో వున్న కొన్ని పత్రాలు లభ్యమయినవి'' అని చెప్పాడు జగదీష్.

అందరూ ఆశ్చర్యంగా జగదీష్ని చూశారు.

రష్యా ప్రపంచంలో ఒక అగ్రరాజ్యం. రష్యా ప్రతి రంగంలోను పురోభివృద్ధి సాధించివుంది. అటువంటి రష్యా దిగ్విజయాన్ని ఎత్తుకెళ్ళి వుంటుందంటే ఎవరూ నమ్మలేకపోయారు. రష్యావద్ద అణ్వాస్త్రాలు తృప్తికరంగా

వున్నవి. చైనాలాటి దేశాలకు భయపడే దేశంకాదు. దిగ్విజయంలాటి వ్యక్తులు రష్యాకద్ద చాలామంది వుంటారు.

"యువరాజ్ మీరేమంటారు?" అడిగాడు బడోద్కార్.

"నాకు నమ్మకంలేదు. జగదీష్‌లాటి వ్యక్తులు ఋజువులు సంపాదించి వుండవచ్చు. ఆ ఋజువులను శత్రువులు సృష్టించి వుంటారని నా అభిప్రాయం! రష్యా అంటే గిట్టనిదేశపు వ్యక్తులు-అభాండాలు వేయడానికి పూనుకుని వుంటారు. గనక రష్యామీదకు మన దృష్టి మళ్ళడం హాస్యాస్పదం!" అన్నాడు డిటెక్టివ్ యువరాజ్.

"అయితే... దిగ్విజయాన్ని ఎవరు ఎత్తుకెళ్ళి వుంటారని అంటారు?" అడిగాడు మంత్రి.

"నా వూహా ప్రకారం చైనీయులై వుండాలి. ఎందుకంటే చైనా రష్యామీదకు కాలు దువ్వుతూంది. రష్యాను తూలనాడుతూంది. రష్యాను అవమానపరచడానికి చైనా ఎత్తువేసి వుండవచ్చు. మనదృష్టి రష్యామీదకు మళ్ళించడానికి చైనీయులకే అవకాశంవుంది" చెప్పాడు యువరాజ్.

"అయితే దిగ్విజయాన్ని చైనీయులే ఎత్తుకెళ్ళి వుంటారా?" అడిగాడు బడోద్కార్.

"అవును" చెప్పాడు యువరాజ్.

"అయితే మన గూఢచారులను చైనా పంపుతాను. అలాగే మీరూ బయలుదేరండి. ఒక తడవ మీరు చైనా వెళ్ళి మన కరెన్సీ తయారగు స్థలాన్ని నామరూపాలు లేకుండాచేసి వచ్చారు. మీ ప్రజ్ఞా విశేషాలు మా కందరకూ తెల్సు. గనక కాదనకండి. చైనాకు బయలుదేరండి. దిగ్విజయాన్ని ఎక్కడ వుంచివున్నా తీసుకుని సురక్షితంగా మనదేశానికి రండి" బడోద్కార్ చెప్పాడు.

"ఇప్పుడు అసాధ్యమైన పని!" చెప్పాడు యువరాజ్.

అందరూ ఆశ్చర్యంగా యువరాజ్ ని చూశారు.

"ఎందుకని?" అడిగాడు బడోద్కర్.

"ఇపుడు చైనా తన దేశాన్ని యావత్తూ యుద్ధ భూమిగ తయారు చేస్తూంది. ఇటువంటి సమయంలో చైనాలోకి ప్రవేశించి బయటపడడం దుర్లభం!" అన్నాడు యువరాజ్.

"మీరు సాహసించాలి. ఒక చైనావాడు ఇండియాలోకి ప్రవేశించి దిగ్విజయాన్ని తీసుకెళ్ళాడు. దిగ్విజయం దేశానికి అత్యవసరమైన వాడు. అటువంటి వ్యక్తిని మనం దక్కించుకోవాలి. కాదనకు యువరాజ్. మీ మేధాతనం, సమయస్ఫూర్తిమీద మాకు గట్టి నమ్మకముంది. మీరు తప్పక దిగ్విజయాన్ని సురక్షితంగా తీసుకొస్తారని ఆశవుంది" అన్నాడు హోం మంత్రి.

"భారతమాత కొరకు ఏ త్యాగానికైనా సిద్ధంగా వున్నాను. దిగ్విజయం ఏ దేశంలో వున్నా తీసుకొస్తాను" అన్నాడు యువరాజ్, చివరకు దృఢ నిశ్చయంతో.

"మీకు కావలసిన ఏర్పాట్లన్నీ చేస్తాము. మీరు ఏ దేశంలోని భారత రాయబారిని సంప్రదించినా ఆ యా దేశ డబ్బు మీ కందుతుంది" అని చెప్పాడు హోం మంత్రి.

సమావేశమయిన వారంతా లేచారు.

4

"సార్! దిగ్విజయం చైనాలో వున్నాడో, రష్యాలో వున్నాడో నిర్ణయించకనే మనం బయలుదేరడం అవివేకమనిపిస్తూంది," అన్నాడు సూరి.

"దిగ్విజయం చైనాలో వున్నా, రష్యాలో వున్నా

మనం తీసుకురావాలి. ముందు చైనాలోకి వెళ్ళి చూద్దాం. దిగ్విజయం వుంటే తీసుకురద్దాం. లేదా రష్యాలోకి ప్రవేశిద్దాం. చైనాలోకి ప్రవేశిస్తే వెళ్ళిన మార్గాన తిరిగి రాలేము. ఎందుకంటే చైనా, రష్యా సరిహద్దు ప్రాంతం వరకు వెళ్ళుతున్నాం. అక్కడ ఇపుడు చైనా భారీ యెత్తున యుద్ధ సన్నాహాలు చేస్తూంది. మనం చైనానుండి తప్పించుకుని రష్యాలోకి ప్రవేశించి తీరాలి. కనక మన ప్రయాణం చైనాకన్నమాట!'' అన్నాడు యువరాజ్.

''నా కంతా గందరగోళంగా వుంది సార్! మనమెలా వెళ్ళాలి?'' అనడిగాడు సూరి.

''ఏర్పాట్లన్నీ చేసి వున్నాను. ఇపుడు టెలిఫోన్ వస్తుంది. ఫోన్ రాగానే జపాన్ వెళ్ళుదాం.''

''జపాన్ ఎందుకు సార్?'' ఆశ్చర్యపడుతూ అడిగాడు సూరి.

''జపాన్ నుండి చైనాలోకి ప్రవేశించడం సులభమని అభిప్రాయపడుతున్నాను.''

''ఎందుకని?''

''ఇపుడు జపాన్ చైనాతో వాణిజ్యం మామూలుగానే చేస్తూంది. కనక మనం జపాన్ వర్తకుల్లా చైనాలో ప్రవేశించాలి,'' అని చెప్పాడు యువరాజ్.

ఆ సమయంలో ఫోన్ మ్రోగింది. యువరాజ్ రిసీవ్ చేసుకున్నాడు.

''ధనార్జనరావుని మాట్లాడుతున్నాను. సముద్రంలో నౌకాదళ సిబ్బంది, గగనంలో వైమానిక సిబ్బంది వెదికారు. కానీ దిగ్విజయాన్ని శత్రువులు యెలా తీసుకు వెళ్ళిపోయారో తెలియలేదు. అయితే జలాంతర్గామిలో తీసుకెళ్ళి వుండవచ్చని భావిస్తున్నారు. మీరడిగిన ఏర్పాట్లన్నీ సిద్ధం చేశాం. ఇక మీరు బయలుదేరవచ్చు. మీరు

వెళ్ళి దిగ్విజయాన్ని తోడ్కొని దిగ్విజయంతో వస్తారని, రావలయునని ఆశిస్తున్నాను'' అని చెప్పాడు ధనార్జన రావ్.

''అంతా దైవానుగ్రహం! వెళ్ళేది కమ్యూనిస్ట్ రాజ్యాలలోకి. కమ్యూనిస్ట్ రాజ్యాలకు, ప్రపంచానికి ఇనుప తెర అడ్డం వుంటుంది. ఇక్కడి విషయాలు నాకు తెలియవు. అక్కడి విషయాలు మీకు తెలియవు. నా శాయశక్తులా ప్రయత్నిస్తాను'' అన్నాడు యువరాజ్.

''ధర్మం, న్యాయంవైపు ఎప్పుడూ బలం వుంటుంది. పాస్‌పోర్టులు సిద్ధంగా వున్నవి'' అని చెప్పాడు ధనార్జన రావ్.

''యస్, బయలుదేరుతున్నాం.''

''విష్ యు గుడ్ లక్.''

యువరాజ్ రిసీవర్ పెట్టేశాడు.

ఆ డిటెక్టివ్ లిద్దరూ కావాల్సిన సరంజామాను పదిల పరచుకున్నారు. సూచనప్రాయంగా వేషాలు మార్చుకున్నారు. విమానాశ్రయంవైపు బయలుదేరారు. దారిలో ధనార్జనరావును కల్సుకున్నారు. విమానాశ్రయంలో విమాన మెక్కారు. విమానం టోక్యోవైపు బయలు దేరింది.

5

విమానం పెకింగ్ విమానాశ్రయంలో ఆగింది. యువరాజ్ సూరీలు దిగారు.

పెకింగ్ చైనాదేశపు రాజధాని. ప్రపంచంలో జనాభా ఎక్కువ గల దేశం చైనా. అంతమంది జనాభాలో ఇద్దరు భారతీయులు కల్సిపోవచ్చు. అలా కల్సి పోవడానికి యువరాజ్ సూరీలకు బాగా తెల్సు.

అక్కడ ఎవరికీ స్వేచ్ఛలేదు. వాక్స్వాతంత్ర్యంలేదు. ప్రభుత్వయాజమాన్యం క్రింద ప్రతి ఒక్కరూ మెలగాలి.

యువరాజ్ సూరిలకు ఇప్పుడు స్వేచ్ఛలేదు. చైనా ప్రభుత్వానికి తెలిస్తే ఏంచేస్తారో బాగా తెలుసు. పెకింగ్ విమానాశ్రయంలో కస్టమ్స్ హౌస్‌లో నిలబడ్డారు. యువరాజ్ సూరిల గుండెలు ధమధమ కొట్టుకుంటున్నవి.

టోక్యోలోని భారత రాయబారి ప్రయత్నం మూలంగా డిటెక్టివ్ లిద్దరికీ తగిన పత్రాలు లభించినవి. కమ్యూనిస్ట్ ప్రభుత్వానికి కావాల్సిన పత్రాలను జపాన్ ప్రభుత్వం సృష్టించి ఇచ్చింది.

వర్తకుల్లా వచ్చారు. వర్తకుల్లా పాస్‌పోర్టు లున్నవి. అంతమాత్రంచేత కమ్యూనిస్ట్ దేశాలు నమ్మవు. ఆ విషయం యువరాజ్‌కు తెలుసు. తమని పనిగట్టవచ్చు. ఆలోచిస్తున్నాడు యువరాజ్.

ఫార్మాలిటీస్ ముగించారు.

ఎటువంటి ఇబ్బందీ లేకుండా కస్టమ్స్ హౌస్‌నుండి బయటపడ్డారు. పెకింగ్‌లో ఎటు వెళ్ళాలి? ఎక్కడకు వెళ్ళాలి? పాత మోడలు టాక్సీ లున్నవి. యువరాజ్ ఒక టాక్సీ కేకేశాడు.

"మంచి హోటల్ ఏది?" అడిగాడు సూరి.

"పెకింగ్ క్వీన్?" చెప్పాడు డ్రైవర్.

"ఆ హోటలుకు పద!" అనంటూ యువరాజ్ సూరిలు ఎక్కారు.

టాక్సీ బయలుదేరింది. పెకింగ్ నగర వీధులు విశాలంగానే వున్నవి. అక్కడి ప్రజలు, వాతావరణం విచిత్రంగా వుంది. సైనికులు మూలమూలనూ కాపలా కాస్తున్నారు. ఏటో నడిచివెళ్ళే జనం, పాత మోడల్ కారులు, లారీలు, సిటీ బస్సులు తిరుగాడుతున్నవి. పెకింగ్ రోడలు

మావో సూక్తులతో దర్శనమిస్తున్నవి.

డిటెక్టివ్ లున్న కారు శరవేగంతో పెకింగ్ నగర వీధిలో దూసుకు వెళ్ళుతూంది. ఆ సమయంలో—

ఒక లారీ ఎదురుగా వస్తున్నది. తప్పుకోవడానికి డ్రైవర్ తన ప్రజ్ఞను అంతటినీ వుపయోగించాడు. కానీ లారీ తప్పుకోవడం లేదు. ఎందుకు?

యువరాజ్ గుండెలు గుభేలుమన్నవి.

టాక్సీ డ్రైవర్ ఎంత ప్రయత్నించినప్పటికి లాభం లేకపోయింది. లారీ టాక్సీని భీకరంగా గుద్దుకుంది. టాక్సీ బానెట్ నుజ్జునుజ్జయింది. డ్రైవర్ అక్కడికక్కడే మరణించాడు.

లారీ కారుని గుద్దుకోబోతుందని సూరిని హెచ్చరిస్తూ డోర్ తెరచి బయటకు గెంతేశాడు యువరాజ్. అలా గెంతిన యువరాజ్ శరీరం రోడ్ మీద దొర్లింది. యువరాజ్ కళ్ళు బైర్లుకమ్మాయి. ఆ దెబ్బలను యువరాజ్ భరించలేకపోయాడు. క్రిందపడ్డ యువరాజ్ లేవలేకపోయాడు.

సాయుధులగు వ్యక్తులు యువరాజ్ ని చుట్టుముట్టేశారు. అతడిని పైకి లేవనెత్తారు.

యువరాజ్ తల విదిలించుకుంటూ తనని పట్టుకున్న వ్యక్తులను చూశాడు. వాళ్ళంతా సైనికులు. తనని ఎందుకు పట్టుకున్నారు? తనని గుర్తుపట్టారా? యువరాజ్ గుండెలు గుబగుబ లాడిపోయాయి.

సూరి రక్తపుమడుగులో పడివున్నాడు. యువరాజ్ తల్లడిల్లిపోయాడు. కారునుండి సూరి దుమికేటప్పుడు బాగా గాయాలు తగిలాయి. అచేతనంగా పడివున్నాడు. సూరిని రక్తంతో చూడగానే యువరాజ్ కు దుఃఖం పెల్లుబికింది. యువరాజ్ శిలాప్రతిమలా నిలబడి వుండిపోయాడు.

క్రింద పడివున్న సూరిని కొందరు వ్యక్తులు ఎటో తీసుకెళ్ళుతున్నారు. ఎక్కడకు? సూరిని ఏం చేస్తారు? యువరాజ్ కు అంతు చిక్కలేదు.

"ఎవరు మీరు? నన్నెందుకు బంధించారు?" అనడి గాడు యువరాజ్. అలా అడగడానికి కమ్యూనిస్టు రాజ్యాలలో మనిషికి హక్కులేదు. స్వేచ్ఛలేదు. తన పొరబాటు వెంటనే గ్రహించుకున్నాడు యువరాజ్.

యువరాజ్ మీ రెవరని ఎప్పుడైతే అడిగాడో అప్పుడే — యువరాజ్ ని నెట్టుకుంటూ, చైనా భాషలో కేకలేస్తూ బయలుదేరారు. తనని ఏం చేస్తారు? ఎక్కడకు తీసుకెళ్ళుతున్నారు? యువరాజ్ కు అయోమయంగా వుంది.

సూరిని ఏం చేస్తారు? సూరిని కాపాడుకునే దెలా? సైనికుల మధ్యవున్న యువరాజ్ ఆలోచిస్తూ నడుస్తున్నాడు.

ఒక పాత డొక్కు కారులోకి యువరాజ్ ని ఎక్కించారు. కారు బయలుదేరింది. పెకింగ్ నగర భవంతులు బాగానే వున్నవి. చైనా చరిత్ర ప్రపంచ ప్రసిద్ధి పొందినది.

ఒక భవనం ముందు యువరాజ్ వున్న కారాగింది. లోనికి గొనిపోయారు. ఆ గది విశాలంగా వుంది. ఎత్తైన గోడలు. కిటికీలు లేవు. చాలా ఎత్తులో వెంటిలేటర్లు వున్నవి.

యువరాజ్ ని లోనకు నెట్టారు. యువరాజ్ కు నాల్గువైపులా నల్గురు వ్యక్తులు నిలబడ్డారు.

"ఎవరు నువ్వు? చెప్పు!" అని ఒకడు గద్దించాడు.

"నేను టోక్యోనుండి వచ్చాను" అనంటూ యువరాజ్ తన జేబులోవున్న పత్రాలను అందించాడు.

"ఇవన్నీ కల్పితాలు. మీరు టోక్యో నగరం రాగానే మా ఏజంట్లు పసిగట్టారు. మీరు భారత రాయబారి కార్యాలయంకి వెళ్ళడం_ ఆ తరువాత పెకింగ్ రావడం జరిగింది,'' అని మరొకడు అన్నాడు.

"మీరెవరు?" ప్రశ్నించాడు యువరాజ్.

"చైనా ప్రభుత్వ స్పెషల్ బ్రాంచ్ ఏజంట్లము. పేరుమోసిన గూఢచారులం. మా గూఢచారులు లేని దేశం లేదు."

"నామీద ఎందుకు అనుమానం కలిగింది?"

"మా సిక్స్త్ సెన్స్ చెప్పింది. ఎవరు మీరు? పెకింగ్ ఎందుకు వచ్చారు?" అని వురిమాడు.

యువరాజ్ నిజం చెప్పలేదు. చెప్పకూడదు. అలా చెప్తే జరగబోయే పరిణామం కళ్ళముందు మెదులుతూంది.

"కలప వ్యాపారస్తుణ్ణి! బిజినెస్ మీద వచ్చాను" అని దృఢంగా చెప్పాడు యువరాజ్.

"అబద్ధం! సర్వ అబద్ధం" అనరిచాడు ఒకడు. అంతే_

ఇంకొకడు ఊడ్చి యువరాజ్ గడ్డంమీద తన పిడికిలితో గుద్దాడు. యువరాజ్ తూలిపడ్డాడు. ఆ విధంగా ఆ నల్గురు చెప్పమని యువరాజ్ ని హింసించడం ప్రారంభించారు.

యువరాజ్ ఆరడుగుల మూడంగుళాలు పొడవు. పొడవుకు తగిన లావు. లావుకు తగిన ఇనుపకండరాలు, వుక్కునరాలు. వజ్ర శరీరం. ఆజానుబాహు. భారీ విగ్రహం. బలమైన చేతులు. తేజోవంత మైన నేత్రాలు.

వారి యిష్టమొచ్చినట్టు యువరాజ్ ని కొట్టుతున్నారు. యువరాజ్ తూలి తూలి పడిపోతున్నాడు. ఆ హింసను భరించలేక తిరగబడ్డాడు. ఆ నలుగుర్ని తన బలంతో,

తను నేర్చుకున్న విద్యలతో ఎదుర్కొన్నాడు. తన చాకచక్యాన్ని వుపయోగించాడు. హోరాహోరీగా పోరాటం ప్రారంభమయింది.

యువరాజ్ తలమీద బలమైన దెబ్బ తగిలింది. ఎవరు ఎలా కొట్టారో యువరాజ్ కు తెలియదు. స్పృహపోగానే క్రింద పడిపోయాడు యువరాజ్.

6

కళ్ళు తెరిచాడు సూరి. అటు యిటు చూశాడు. తనిప్పుడు ఎక్కడున్నది గుర్తుకు రాలేదు. కాసేపు తరువాత జ్ఞాపకం వచ్చింది, తను పెకింగ్ నగరంలో వున్నట్టు!

యువరాజ్, తను టాక్సీలో వెళ్ళుతూంటే ఎదురుగా లారీ రావడం, లారీ ఢీకొట్టుకుంటుందని గ్రహించిన యువరాజ్ తనని హెచ్చరించి దుమకడం తనకు తెల్సు. తను దుముకు సమయంలో బూటుకాలు డోర్ కు తగిలింది. అంతే క్రింద పడిపోయాడు. ఆ తరువాత ఏం జరిగింది తనకు తెలియదు.

తలకు బాండేజ్ చుట్టబడి వుంది. కాళ్ళకు చేతులకూ వుంది. అంటే బలమైన గాయాలు తగిలి వుండాలి. కాని అంత బాధ అనిపించలేదు. తనని ఎవరు తెచ్చారు? ఎవరు చికిత్స చేశారు? ఒకవేళ యువరాజ్ తెచ్చాడా? అని ఆలోచిస్తున్నాడు సూరి.

గాజుల చప్పుడు వినబడింది.

సూరి వులిక్కిపడ్డాడు. దయ్యమనీ కాదు. భూతమనీ కాదు. అది చైనాదేశం. పెకింగ్ నగరంలో వున్నాడు. చైనా స్త్రీలు గాజులు తొడుక్కుంటారా? గాజుల చప్పుడు వచ్చినవైపు సూరి తన తలను తిప్పిచూశాడు.

ఒక హిందూ స్త్రీ నిలబడి వుంది. నిండుగా చీర కట్టుకుని వుంది. నొసట దూపాయంత కుంకుమ బొట్టు తళతళ మంటూంది. ఆమెలో చైనా స్త్రీల పోలిక అంతగా లేదు. భారతీయ వనితలాగుంది. యవ్వనంలో వుంది. అందమైన ముఖం. కన్నార్పకుండా ఆమెను చూశాడు సూరి.

ఆమె సూరి తనని చూస్తున్నాడని గ్రహించి, భయపడిపోయి, ఖంగారుగా లోనికెళ్ళిపోయింది.

సూరి ఆశ్చర్యానికి అంతులేదు.

తనని చూసి ఎందుకు భయపడింది? ఆమెవరు? తనకి ఎందుకు శుశ్రూష చేసింది? సూరికి అంతుపట్టలేదు. అది చాలా చిన్న యిల్లు. పొందికగా వుంది. సూరి పరిపరి విధాల ఆలోచిస్తూ పడుకుని వున్నాడు.

ఆ వనిత చైనా స్త్రీలా తయారై తిరిగి సూరి మంచం వద్దకు వచ్చింది.

సూరి రెండు నిముషాలు తదేకంగా చూసి, "మీరెవ రండి? నేనెలా యిక్కడకు వచ్చాను?" అనడిగాడు.

"నేను హిందూ స్త్రీని!" అని చెప్పిందామె.

సూరి అదిరిపడి పోయాడు. చైనాలో హిందూ స్త్రీ వుండడమేమిటి? చైనాకు ఆమె ఎలా వచ్చింది? ఏమిటీ విచిత్రం?

"చైనాకు ఎలా వచ్చారు?" అనడిగాడు సూరి ఆశ్చర్యంగా.

"మా పూర్వీకులు ఎప్పుడో వలస వచ్చారు. వారి సంతతిని! నాకు హిందూదేశమన్నా, హిందూ ధర్మమన్నా అమితమైన ప్రేమ!! చాటుగా నేను అప్పుడప్పుడు హిందూ స్త్రీలా అలంకరించుకుని సంతోషపడుతూ వుంటాను" అని చెప్పిందామె.

"మీ అమ్మా నాన్నలు లేరా?"

"వున్నారు. ఉద్యోగరీత్యా బయట వెళ్ళివున్నారు. ఇండియాకు పారిపోయి రావలయునని కలలు కంటూనే వున్నాం. వీలు కావడంలేదు. ఇక్కడి ప్రభుత్వం, మనుషులు, మమ్ములను నానా హింసలూ పెట్టుతున్నారు," అని వేదనతో చెప్పిందామె.

"ఇప్పుడు మీరు కట్టుకున్న చీరను ఎందుకు విప్పేసి ఈ డ్రస్ కట్టుకున్నారు?"

"మీరు సైనికులేమోనని భయపడ్డాను. నేను హిందూ స్త్రీ వేషంలో వుంటే సైనికులు చూస్తే ప్రాణాలతో వదిలిపెట్టరు. అందుకని భయపడ్డాను."

సూరికి అర్థమయింది.

"నన్నిక్కడకు ఎందుకు ఎలా తీసుకొచ్చారు?" అడిగాడు సూరి.

"కొందరు సైనికులు మిమ్ములను మోసుకొచ్చి ఈ వీధి చివర పడేసి వెళ్ళిపోయారు. మీరెవరో నాకు తెలియదు. తోటి మానవుడు రక్తంతో తడిసి వుంటే చూడ్లేక పోయాను. నా మనసు ఒప్పుకోలేదు. నేను మిమ్ములను తీసుకురావడం సైనికులు చూస్తే నన్ను ప్రాణాలతో వదిలిపెట్టరు. కానీ- ధైర్యం చేశాను. మిమ్ములను మా యింటికి తీసుకవచ్చాను" చెప్పిందామె.

"హృదయపూర్వకంగా కృతజ్ఞతలు అందజేస్తున్నానండి. దయ, జాలి లేనిచో మానవజాతే అంతరిస్తుంది. దయ, జాలి-హిందూ ధర్మంలో నిండుగ వున్నవి. ఆ సంతతికి చెందిన మీలో నిబిడీకృతమయిన జాలికి, కరుణాశ్రీ హృదయానికి నా జోహార్లు" అని సూరి పొగిడాడు.

"ఎక్కువ పొగడకండి" సిగ్గుపడిందామె.

"పొగడడం కాదండి. చైనీయుల మధ్య హిందువు-హిందువులా వున్నందుకు గర్వపడుతున్నానండి" చెప్పాడు సూరి.

"మీరెవరు? ఎందుకు వచ్చారు?" అడిగిందామె.

"నేను భారతీయుడ్ని. ఆంధ్రుణ్ణి!!"

"ఎందుకు వచ్చారు?"

సూరి తటపటాయించాడు. నిజం చెప్పాదామా? వద్దా? ఆమె తనని ఆదరించి శుశ్రూష చేసింది. కపట వ్యాధ-యురాలైతే యిలా చేస్తుందా? కానీ చెప్పడం మంచిది కాదేమో?

"మీకెందుకులెండి!"

"చెప్పండి ఫరవాలేదు. నేనూ భారతీయురాలిని. మాతృదేశానికి ద్రోహం చేయను. మీరింత దూరం ప్రాణాలను తెగించి వచ్చారు. వీలైతే నాకు తోచిన సహాయం చేస్తాను" అని చెప్పిందామె.

"నేను ఒక్కడినే మీకు కనబడ్డానా? మరెవరయినా నా ప్రక్కన వున్నారా?" అడిగాడు సూరి.

"ఎవరూ లేరండి. మీరొక్కరే వున్నారు."

సూరి గుండెలు ఝల్లుమంది. యువరాజ్ ఏమయ్యాడు? ఆయన ప్రమాదానికి గురయ్యాడా? సూరి భయపడి పోయాడు.

"నా ప్రక్కన డిటెక్టివ్ యువరాజ్ వుండాలి. ఏమయ్యాడు?"

"మీరెందుకు ప్రమాదానికి గురయ్యారు?"

"మేము వెళ్ళే టాక్సీని ఒక లారీ గుద్దుకుంది. ఆ ప్రమాదంలో యువరాజ్, నేను వేరుపడిపోయాం" చెప్పాడు సూరి. అదురు బెదురులతో ఆమెను చూస్తూ

"ఆయన ఎక్కడ వుంటాడు?" ఖంగారుగా ప్రశ్నించాడు సూరి.

"ఏమో? యువరాజ్ సంగతి తరువాత చూద్దాం. మీరెందుకు వచ్చారు?" అడిగిందామె.

"నేను యువరాజ్ అసిస్టెంట్‌ని. మన భారతదేశం నుండి దిగ్విజయం అనువ్యక్తిని అపహరించుకు వచ్చారు. చైనీయులే ఆ పని చేశారని తెల్సి అన్వేషిస్తూ వచ్చాం," అని చెప్పాడు సూరి.

ఆమె ఫకాలున నవ్వింది. ఆ నవ్వు వెనుక దాగివున్న విషం వెల్లబికింది. గంభీరంగా నవ్వుతూంది. సూరికి అగమ్యగోచరంగా వుంది. ఆమె నవ్వును బట్టి, ఆమె గూఢచారుల మనిషని సూరి గ్రహించాడు!!

ఆమె నవ్వుతూనే చేతులు తట్టింది. అంతే—

ఆ ఇంట్లో దాగివున్న ఆరుమంది వ్యక్తులు పిస్తోళ్ళు పట్టుకుని సూరికి గురిచూపుతూ చుట్టుముట్టారు. సూరి అపాయాన్ని గుర్తించాడు. శత్రువుల పథకంలో అవలీలగా తను చిక్కుకున్నందుకు తనని తాను నిందించుకున్నాడు సూరి.

వాళ్ళు తనని నిర్దాక్షిణ్యంగా చంపేస్తారు.

7

డిటెక్టివ్ యువరాజ్ కళ్ళు తెరిచాడు. క్రింద అచేతనంగా పడివున్నాడు.

యువరాజ్ కెదురుగా నలుగురు ఆసీనులై, చేతులలో పిస్తోళ్ళు పట్టుకుని వున్నారు.

ఎక్కడో ఫోన్ మ్రోగిన చప్పుడయింది. యువరాజ్ అలా చెవులు రిక్కించి పెట్టివున్నాడు. క్లిక్‌మన్న చప్పుడు. ఫోన్‌లో వింటూన్నపుడు ఉఁ ఉఁ అంటూన్న

ధ్వని వినబడుతూంది. కాసేపటికి ఫోన్ పెట్టిన చప్పుడు వినబడింది. యువరాజ్ ఏం జరుగుబోతుందో ఎదురు చూస్తున్నాడు.

"కామ్రేడ్స్! ఇతను డిటెక్టివ్ యువరాజ్! భారత దేశంనుండి వచ్చినవాడు. దిగ్విజయం ఎక్కడున్నది ఆచూకీ తెల్సుకుని తీసుకుని వెళ్ళడానికి వచ్చినవాడు. ఈ విషయం ఇప్పుడే ఇతని అసిస్టెంట్ సూరి చెప్పాడట! ఇతనిని వెంటనే చంపేయమని ఆజ్ఞ వచ్చింది" అని చెప్పాడు.

యువరాజ్ గుండెలు ఆవశించిపోయాయి. గడగడ లాడిపోయాడు. సూరి ఎందుకు చెప్పాడు? సూరి ఇప్పుడు ఎక్కడున్నాడు? ఇంత నిజం చెప్పాడంటే శత్రువులు ఏదో మోసం చేసివుంటారు? సూరి అపాయంలో వున్నాడా?

ఆ వ్యక్తులు యువరాజ్ వద్దకు వస్తున్నారు.

యువరాజ్ మనసు చకచక ఆలోచిస్తూంది.

పిస్తోళ్ళు పట్టుకున్న నలుగురు వ్యక్తులు యువరాజ్ పడివున్న చోటుకు వచ్చారు. వరుసగా నిలబడ్డారు. నలుగురు తమ పిస్తోళ్ళను యువరాజ్‌కు గురిపెట్టారు. యువరాజ్ గడగడ వణికపోతున్నాడు. ఇక కొద్ది సేపటికి తన ప్రాణాలు పోవవి. వాళ్ళ చేతులలో ప్రాణాలు వదలడంకంటే ధైర్యంగా ఎదిరించి మరణించాలను కున్నాడు.

"మిస్టర్ యువరాజ్! మీరు చెప్పనంత మాత్రాన తెల్సుకోలేము అనుకోకండి. మీరు చైనా ఎందుకు వచ్చారో మాకు తెలిసిపోయింది. ఇక మీరు బ్రతికి వుండకూడదు" అనంటూ పిస్తోలు యువరాజ్ గుండెలకు గురిపెట్టాడు ఒకడు. మిగతా ముగ్గురూ అదే విధంగా గురిపెట్టారు.

యువరాజ్ నోటిలో తడారిపోయింది. వళ్ళంతా జలదరించిపోతూంది.

ఒక్క పొర్లింపు పొర్లాడు. ఆ పొర్లింపులో అయిదు ఏనుగుల బలముంది. పొర్లగానే పిస్తోళ్ళు ప్రేలాయి. గురి తప్పడం మూలంగా గుళ్ళు తగలలేదు. అలా పొర్లిన యువరాజ్ ఇంకా బలాన్ని కూడకట్టుకుని, వరుసగా నిలబడ్డ వ్యక్తుల కాళ్ళను భయంకరంగా ఢీకొట్టుకున్నాడు.

రోడ్ రోలర్ కమ్మినట్టయింది. నలుగురూ తూలి పడ్డారు. ఇద్దరు ముందుకు పడ్డారు. ఇద్దరు వెనుకకు పడ్డారు. ఆ అదనుచాలు. యువరాజ్ స్ప్రింగ్ లా లేచాడు. లేచినదే తడవు ఆ వ్యక్తుల చేతులలోని పిస్తోళ్ళను ఎగురగొట్టేశాడు. హెర్క్యులెస్ లా ఢీకొన్నాడు.

ఆ వ్యక్తులు సామాన్యులు కారు. ఆరితేరినవారు. కండలు తిరిగిన శరీరాలు. భయంకర స్వరూపులు.

యువరాజ్ మీదికి విరుచుకు పడ్డారు. తనొక్కడు ఆ నల్గుర్ని పడగొట్టడం అసాధ్యమైన పని. కానీ యువరాజ్ జూడో ఫైట్స్ని-కేరళ కళరి విద్యను- మల్లయుద్ధ ప్రవీణతను వుపయోగించి ఆ నలుగురికి సమాధానమిస్తూన్నాడు. అయినా వీలుకావడంలేదు.

ఆ వ్యక్తులు మొరటుతనంగా విజృంభిస్తున్నారు. యువరాజ్ అలసిపోతున్నాడు. సమయం చూశాడు. ఆ నలుగురితో పోరాడలేక చివాలున ఆ గదిలోనుండి బయటకు గెంతి తలుపుమూసి గొళ్ళెం పెట్టేశాడు.

తలుపును దబదబ బాదుతున్నారు. ఆ శబ్దానికి అక్కడకు మరెవరయినా రావచ్చు! అనుకుంటూ యువరాజ్ ముందుకు కదిలాడు.

లోనవున్న వ్యక్తులు తలుపును బాదు చప్పుడుకు బయటవున్న సైనికులు ఇద్దరు వస్తున్నారు. యువరాజ్ అక్కడొక స్తంభం చాటున నక్కి నిల్చున్నాడు. ఆ వ్యక్తులను వదిలితే తలుపుతోస్తారు. తలుపు తోస్తే తనని వాళ్ళు పట్టుకోవచ్చు. అందుకు అవకాశం యివ్వకూడదు.

యువరాజ్ వూపిరి బిగపట్టి నిలబడ్డాడు. ఆ సైనికులు దగ్గర పడగానే, గురిచూసి కొట్టవలసినచోట కొట్టేశాడు. కిక్కురుమనకుండా పడిపోయారు. యువరాజ్ క్షణం ఆలస్యము చేయలేదు. ఆదరాబాదరా బయటకు వచ్చాడు.

పెకింగ్ లోని ఒక వీధి అది!

పేవ్ మెంట్లమీద చైనీయులు బారులు తీరి నడుస్తున్నారు కార్లు హోరుపెడుతూ పరుగెత్తుతున్నవి. లారీలు, సిటీ బస్సులు-టాక్సీలు సందడిగా దూసుకు వెళ్ళుతున్నవి. అక్కడి ప్రజలలో ఏదో వింత గోచరిస్తూంది. ఎందుకనో అందరూ మౌనంగా వుంటున్నారు.

ఒకర్ని మరొకరు పలుకరించడం లేదు. నిశ్శబ్దంగా నడుస్తున్నారు. యువరాజ్ ఆ జనంలో కల్సిపోయి నడవడం ప్రారంభించాడు. నడుస్తున్నా డన్నమాటే గాని ఆయన దృష్టి అంతా సూరిమీద లగ్నమైవుంది. సూరి ఎక్కడుంటాడు? శత్రువులకు నిజం ఎందుకు చెప్పాడు? సూరిని తెల్సుకునేదెలా? ఆలోచిస్తూ యువరాజ్ నడుస్తున్నాడు.

నడిచే యువరాజ్ తిరిగి చూశాడు. ఆశ్చర్యం!—

అల్లంత దూరంలో సైనికులు పరుగెత్తుకుంటూ వస్తున్నారు. సైనికులను చూచిన ప్రజలు తప్పుకుంటున్నారు. సైనికులను చూడగానే యువరాజ్ గుండెలు గడగడలాడాయి.

ఈ దఫా సైనికులు తనని పట్టుకుంటే నడివీధిలోనే కాల్చి పారేస్తారు. యువరాజ్ గబగబ నడవడం ప్రారంభించాడు.

అప్పుడే ఏదో ఫ్యాక్టరీ కార్మికులు తమ షిఫ్ట్ ముగించుకుని గుంపుగా వచ్చారు. ఆ గుంపులో చేరిపోయాడు. ఆ కార్మికులు దాదాపు మూడువందల మంది వుంటారు. ఆ మూడువందల మందిని కొందరు సైనికులు చుట్టిముట్టి ఎటో తీసుకెళ్ళుతున్నారు. ఎక్కడకు? దేనికి? యువరాజ్ వూహా కందలేదు.

ఆ నగర మధ్యలో ఒక మైదానముంది. ఆ మైదానం లోకి కార్మికులందరూ చేరుకున్నారు.

కొందరు సైనికులు కార్మికులకు 'సైనిక శిక్షణ' ఇవ్వడం ప్రారంభించారు. యువరాజ్ ఆశ్చర్యానికి అంతులేదు.

రష్యా-అంటే-పగ ద్వేషం పుట్టిపడే నినాదానాలు చేస్తూ కార్మికులు సైనిక శిక్షణ పొందుతున్నారు.

"రేపటి రోజునే రష్యాతో యుద్ధం సంభవించవచ్చు! అందుకని ఈ రోజే మీరంతా సిద్ధంగా వుండాలి" అని సైనికాధికారులు ఘోషిస్తున్నారు. కార్మికులు శిక్షణ పొందుతున్నారు. యువరాజ్ విస్తుపోతున్నాడు. రష్యా సోదర కమ్యూనిస్ట్ దేశం. మరి మావోకు సోవియట్ యూనియన్ అంటే ద్వేషమెందుకు? యువరాజ్ కు అంతుపట్టలేదు.

సైనిక శిక్షణ సుమారు రెండు గంటలసేపు సాగింది. ఆ శిక్షణలో యువరాజ్ కూడా పాల్గొన్నాడు.

ప్రతి కార్మికుడూ తమపని ముగియగానే తప్పనిసరి రెండు గంటలసేపు సైనిక శిక్షణ పొంది తీరాలన్నది ఆ దేశనాయకుల జులుం!! అంటే ప్రతి వ్యక్తిని చైనా-సైనికునిలా తయారు చేయడంలో మునిగివుందని యువరాజ్

గ్రహించాడు.

ఇపుడు తనెలా బయట పడడం? సూరి ఎక్కడ వుంటాడు? దిగ్విజయాన్ని చైనీయులు ఎక్కడ బంధించి వుంటారు? తెల్సుకునేదెలా? యువరాజ్ ఆలోచిస్తున్నాడు. ఆ సమయంలో—

కార్మికులను సాయుధులగు వ్యక్తులు కొందరు చుట్టుముట్టేశారు. ప్రతి కార్మికుడిని పరిశీలనగా చూస్తున్నారు. యువరాజ్ కు బోధపడిపోయింది. తన కొరకు వెదుకుతున్నారా? తను వాళ్ళ చేజిక్కితే ప్రాణాలతో బయట పడడం అసాధ్యం!

సైనికులు కార్మికులను చూసుకుంటూ వస్తున్నారు.

8

ఆరు పిస్తోళ్ళు సూరిని హుంకరిస్తూ గురి చూస్తున్నవి!

బెడ్ మీద కూర్చునివున్న సూరి గుండెలు జలదరించిపోతున్నవి. ధమధమ కొట్టుకుంటున్నవి. కొద్ది సేపటిలో ఆరు పిస్తోళ్ళు ప్రేలుతాయి! ఏం చేయాలి? సూరి అదురు బెదురులతో ఆ పిస్తోళ్ళవంక చూశాడు.

అందరూ ఒకే తడవ ట్రిగ్గర్లు అదమబోతున్నారు.

సూరి బోర్లాపడిపోయి మంచం క్రిందకు దూరేశాడు. అదే సమయానికి పిస్తోళ్ళు ధమధమ ప్రేలాయి. సూరిని మంచం పిస్తోళ్ళ బారినుండి కాపాడింది.

సూరి తటాలున మంచాన్ని ఒకవైపు పైకిలేపాడు.

ఆ మంచం సూరికి కవచంలాగుంది. సూరికి గుళ్లు తగలవు. కానీ— సూరికి ముచ్చెమటలు పోస్తున్నవి. గుండెలు వేగంగా దడదడలాడుతున్నవి. ఒళ్ళంతా భయంతో తేలియాడిపోతూంది.

ఆ వ్యక్తులు మంచాన్ని పట్టుకుని లాగడానికి ప్రయత్ని

స్తున్నారు. సూరి తన బలాన్నంత కూడకట్టుకుని ఒక్క వూపు వూపుతూ ఆ ఆరుగురిమీద పడిపోయాడు.

అందరూ క్రిందా మీదా పడిపోయారు.

సూరిని మోసంచేసిన యువతి_ సూరి చేయి సాహసానికి నోరు తెరిచి తిలకిస్తూంది. అందరూ పడిపోగానే సూరి ఆలస్యం చేయలేదు. ఒక్క గెంతు గెంతాడు. ఆ యువతిముందు నిలబడి ఈడ్చి ఆమె గడ్డంమీద కొట్టాడు. వఢేలున పడిపోయింది. ఆమె పెదాలు చిట్లి నెత్తురు కారుతూంది. అచేతనంగా క్రిందపడిపోయింది.

ఆరుగురు ఆదరాబాదరా లేస్తున్నారు. కేకలెట్టుతున్నారు. ఆగమని అరుస్తున్నారు. సూరి లేడిలా గెంతి బయటపడి, రోడ్డుమీద పరుగెత్తడం ప్రారంభించాడు. గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నవి. వాళ్లు తప్పక తనని తరుముకు వస్తారు. పరుగెత్తే సూరిని రోడ్డుమీది జనం విచిత్రంగా చూస్తున్నారు. తనిక పరుగెత్తడం శ్రేయస్కరం కాదు. తలకు బాండేజ్ వుంది. చేతులకు కాళ్ళకూ వుంది. పరుగెత్తుతూనే సూరి బాండేజ్ ని తీసేశాడు. ఆశ్చర్యం! —

బాండేజ్ వున్న చోట గాయాలు లేవు. మరెందుకు బాండేజ్ కట్టారు? తనకెందుకు స్పృహ లేదు? టాక్సీ ఆక్సిడెంటులో తనకు గాయాలు తగలలేదా? తనని నమ్మించడానికి బాండేజ్ కట్టారని నిర్ణయించుకున్నాడు సూరి.

పరుగెత్తే సూరిని రోడ్డుమీద నడిచేవారు వింతగా చూస్తున్నారు. అల్లంత దూరంలో సైనికులు పరుగెత్తుకుంటూ వస్తున్నారు. సూరి గుండెలు ఝల్లుమంటున్నవి. ఎలా? ఇప్పుడేం చేయాలి? అలా నడిచే సూరికి కుడివైపుకు చిన్న సందు గోచరించింది.

ఆ సందులోకి తృటిలో దూరాడు. గబగబ నడవడం

ప్రారంభించాడు. చైనీయుల ముఖాలలో కళ లేదు. అందరూ ఏదో బాధకు లోనయినట్లు గోచరిస్తున్నారు.

సూరి అలా నడిచివెళ్ళగానే ఒక మైదానం వచ్చింది. ఆ మైదానంలోని కార్మికులను కొందరు సైనికులు తనిఖీ చేస్తున్నారు. ఎందుకు? యువరాజ్ వున్నాడా? ఆ కార్మికులను పరికించి చూశాడు.

కార్మికులందరిని సైనికులు వదిలిపెట్టేశారు. అందరూ తమతమ ఇళ్ళకు బయలుదేరారు. యువరాజ్ అందరితో కల్సి బయలుదేరాడు. సూరి అదనుచూసి ఆ కార్మికులలో కల్సిపోయాడు.

ఇంతలో సూరిని తరుముకుంటూ వచ్చిన వ్యక్తులు మళ్ళీ ఆ కార్మికులను చుట్టుముట్టేస్తున్నారు.

యువరాజ్, సూరికి కన్ను గీటాడు. అంతే, సూరి మెల్లిగా జారుకునేశాడు. యువరాజ్ కూడా జారుకునేశాడు. ఆ డిటెక్టివ్ లిద్దరూ అలా తప్పుకోడానికి దోహదమిచ్చింది కార్మికులే!

మళ్ళీ సైనికులు చుట్టుకోగానే విసుగుచెందిన కార్మికులు గందరగోళంగా అరుస్తూ అటు యిటు వురికారు. సైనికులు అదుపులో పెట్టడానికి ప్రయత్నించేటప్పుడు యువరాజ్ సూరీలు తప్పుకునేశారు. అదృష్టం కల్సి రావడం మూలంగా డిటెక్టివ్ లిద్దర్ని సైనికులెవరూ చూడలేదు.

గబగబ నడుస్తూ ఇద్దరూ కల్సారు. ఆ విధంగా కల్సి మాట్లాడకూడదు. స్నేహం చేయడానికీ కమ్యూనిస్ట్ రాజ్యాలలో నిబంధన లున్నవి. రోడ్డుమీద బహిరంగంగా మాట్లాడితే సైనికులు బంధించవచ్చు. యువరాజ్ సూరీలు మౌనంగా దూర దూరంగా నడిచారు. నడుస్తున్నారు.

రోడ్డుమీద వాహనాల రద్దీ తగ్గుముఖం పట్టింది.

నిర్మానుష్యమైన చోటు రాగానే ఇద్దరూ కలిశారు. మెల్లగా మాట్లాడుకోవడం ప్రారంభించారు.

సూరి తనకు జరిగింది చెప్పి నొచ్చుకున్నాడు.

యువరాజ్ తనకు జరిగింది చెప్పాడు.

“దిగ్విజయం ఎక్కడ వుంటాడని మీరూహిస్తున్నారు?” అడిగాడు సూరి.

“రష్యా. చైనా సరిహద్దు ప్రాంతాలలో వుంచి వుంటారు. ఎందుకంటే చైనాపై దాడికి సోవియట్ యూనియన్ కుట్రపన్నుతున్నదని చైనా ప్రజలలో దుష్ప్రచారం లేవనెత్తి పెకింగ్ నాయకులు యుద్ధ సన్నాహాలు భారీ ఎత్తున చేయడం ప్రారంభించి చాలా రోజులైంది. కనక రష్యామీద దండయాత్ర చేయడానికి చైనా అన్ని ఏర్పాట్లను సమకూర్చుకుంది” అని చెప్పాడు యువరాజ్.

“అయితే,మనమిప్పుడెటు వెళ్ళాలి?”అడిగాడు సూరి.

“ఉత్తర చైనా ప్రాంతాలలో చైనా యుద్ధసన్నాహం తీవ్రస్థాయి నందుకుని వుంది. అంతేకాక ఈశాన్య, వాయవ్య సరిహద్దు ప్రాంతాలలో కూడా చైనా యుద్ధం చేయడానికి తయారుగా వుంది. కనుక దిగ్విజయాన్ని సరిహద్దు ప్రాంతాలకు తరలించి వుంటారు. సరిహద్దు ప్రాంతాల మాప్ ను చూపి, మాప్ ప్రకారం వ్యూహాలు పన్నమని సైనికాధికారులు బలవంతం చేయవచ్చు. దిగ్విజయం వ్యూహం పన్నితే రష్యాతో చైనీయులు తలపడవచ్చు” అని చెప్పాడు యువరాజ్.

“ఇప్పుడు ఎలా వెళ్ళాలి? మనం చైనాలోకి ప్రవేశించినట్టు చైనా ఏజంట్లకు తెలిసిపోయింది. ఇక సైనిక రంగానికి తెల్సిపోయి వుంటుంది. దిగ్విజయాన్ని కను

గొనడానికి మనం వచ్చామని_దిగ్విజయాన్ని ఇంకా కట్టు దిట్టమైనచోట పదిలపరచవచ్చు' సూరి చెప్పాడు.

యువరాజ్ మౌనంగా తలవంచుకుని నడుస్తున్నాడు.

9

చీకటి పడిపోయింది. ఎక్కడకు వెళ్ళాలో ఏం చేయాలో అంతుపట్టలేదు. ఆ రాత్రికి ఎక్కడో ఓచోట తలదాచుకోవాలి. రష్యా సరిహద్దు ప్రాంతానికి ఎటు వెళ్ళాలో ఆలోచించాలి.

రోడ్డుకు కాస్త దూరంలో ఒక యిల్లువుంది. ఆ యింటి వైపు నడిచారు. యువరాజ్ సూరీలు ఆ యింటిముందు నిలబడి, కేకేసారు.

"ఎవరూ?" అనంటూ ఒకతను బయటకు వచ్చాడు. అతనికి 30 సంవత్సరాలు వుంటాయి, పొడుగుకు తగ్గ లావు. లావుకు తగిన శరీరం.

"ఈ రాత్రికి మేమిద్దరం మీ యింట్లో వుండవచ్చా?" అడిగాడు యువరాజ్.

"వీలు పడదు. మన దేశంలో మన మనుకున్నచోట నివసించకూడదు. మనకు యిష్టమయిన పనిని చేయకూడదు. మన ప్రభుత్వం ఎక్కడ వుండమంటుందో అక్కడ వుండాలి. ప్రభుత్వం ఏం పని చేయమంటుందో ఆ పని చేయాలి. మీకు తెలియదా?" అడిగాడతను.

యువరాజ్ కు ఆ విషయం తెల్సు. చైనాలో ఒక వ్యక్తి తానను కున్నచోట నివసించలేడు.

"తెల్సు. చీకటిపడిపోయింది" చెప్పాడు యువరాజ్.

"చీకటి పడిపోతే హోటలుకు వెళ్ళండి."

"హోటలులో గదులు ఖాళీలు లేవు."

"నేనొక ప్రభుత్వ వుద్యోగిని! మీబోటి వారికి

ఆశ్రయం యిస్తే నా పైఅధికారులు వూరికే వదిలిపెట్టరు.''

''మేమిద్దరం మీ యింట్లో అతిరహస్యంగా దాగుకుని విశ్రాంతి తీసుకుంటాం. మావలన మీ కేటువంటి యిబ్బందీ కలగదు.''

''ఇంతకీ మీరెవరు?''

''లోనికి పదండి చెప్తాను'' అనంటూ యువరాజ్ అతనింట్లోకి ప్రవేశించాడు. అతను ప్రభుత్వ వుద్యోగని చెప్పాడు. ఏ వుద్యోగి? ఆలోచిస్తున్నాడు యువరాజ్.

''మీరుచేయు వుద్యోగం ఏమిటి?'' అడిగాడు యువరాజ్.

''జెట్ ఫైటర్ పైలెట్ ని. సైన్యంలో వుంటున్నాను. వైమానిక దళంలో పైలెట్ ని!'' చెప్పాడతను.

''మేమిద్దరం గూఢచారులం! సీక్రెట్ బ్రాంచ్ ఏజెంట్లము. మన ప్రభుత్వ స్పెషల్ బ్రాంచ్ లో వుంటు న్నాము. ఇద్దరు భారతీయులు వచ్చారట! వారిని అన్వే షిస్తూ రహస్యంగా తిరుగాడుతున్నాం'' అని చెప్పాడు యువరాజ్.

పైలెట్ ఆశ్చర్యంగా యువరాజ్ ని, సూరిని చూశాడు. తబ్బిబ్బైపోయాడు. షేక్ హాండ్ యిచ్చాడు.

''కంగ్రాచ్యులేషన్స్! ముందేమీరు ఎస్.బి.ఏ.కు చెందినవారని చెప్పకూడదా!'' అనన్నాడు పైలెట్ చెయ్యి కుదుపుతూ.

''ఫరవాలేదు. మీరెవరయిందీ తెలియలేదు. అందుకని ముందుగా నేను చెప్పలేదు'' అనన్నాడు యువరాజ్.

''కూర్చోండి'' అన్నాడు పైలెట్.

''మీ పేరు?'' అడిగాడు సూరి.

''ఎన్ సేచింగ్'' చెప్పాడు పైలెట్.

యువరాజ్ సూరీలు కూర్చున్నారు. అతిథిమర్యాదలు

చేయడానికి ఎన్ సేచింగ్ తంటాలు పడుతున్నాడు. కొన్ని రొట్టెలు, ఇంకా ఇంకా ఏవేవో తెచ్చాడు. యువరాజ్ సూరీలు ముందు పెట్టాడు. డిటెక్టివ్ లిద్దరూ ఆకలితో వున్నారు. రొట్టెముక్కలను అందుకున్నారు.

"భారతీయులు ఇద్దరు పెకింగ్ మీదకు వచ్చారు? ఎలా వచ్చారు?" అడిగాడు ఎన్ సేచింగ్.

"మన ఏజెంట్లు ఇండియాలోవున్న దిగ్విజయాన్ని ఎత్తుకొచ్చేశారు. దిగ్విజయం కొరకు వచ్చారని మన ఏజెంట్లు పసిగట్టారు."

"అఁ నాకు అర్థమయింది. సరిహద్దు ప్రాంతంలో దిగ్విజయాన్ని వుంచి వున్నారు. రష్యాతో యుద్ధం చేయడానికి మన సైనికబలం యావత్తూ సిద్ధంగా వుంది. వ్యూహాలు పన్నడానికి దిగ్విజయాన్ని అక్కడకు తీసుకెళ్ళారని విన్నాను."

యువరాజ్ గుండెలు గడగడ లాడిపోయాయి. తన కేదో అదృష్టం కల్సివచ్చినట్టయింది. దిగ్విజయాన్నెక్కడ దాచారో ఎన్ సేచింగ్ నడిగితే అనుమానపడొచ్చు.

"దిగ్విజయం వ్యూహం పన్నాడంటే రష్యా సైనికులను త్రుటిలో మన సైనికులు జయించ గలుగుతారు" అని చెప్పాడు యువరాజ్.

"అవును. మన వైమానిక దళం కూడా దాడిచేయడానికి దిగ్విజయం వ్యూహానికి యెదురు చూస్తూంది. పెకింగ్ లో వున్న వైమానికదళ సిబ్బంది అంతా రేపు బయలుదేరుతూంది. నేనూ వెళ్ళుతున్నాను. ప్రొద్దున్నే ఎనిమిది గంటలకు ఇక్కడకు కారు వస్తుంది" అని చెప్పాడు ఎన్ సేచింగ్.

"సోవియట్ యూనియన్ని మన చైనీయులు దెబ్బ తీస్తారు" అని యువరాజ్ చెప్పాడు, అతనిని మాటలలో

పెడుతూ.

"అవును. మన చైనా రక్షణమంత్రి సరైనా పథకాలను వేసివున్నాడు. రష్యా ఒక దుర్మార్గమైన దేశం. చైనాను కబళించడానికి ప్రయత్నిస్తూంది. అటువంటి రష్యాను నామరూపాలు లేకుండా చేయాలి. అదే మావో ప్రతిజ్ఞ!" అని చెప్పాడు ఎన్ సేచింగ్.

ఇప్పుడు చైనాలో రష్యామీద దుష్ప్రచారాలు చేస్తున్నారని యువరాజు వూహించాడు. సరిహద్దు వివాదమంటూ లేపి రష్యామీదకు చైనా ప్రజలను పురిగొలిపి మావో బావుకునేదేమిటో యువరాజ్ కు బోధపడలేదు. మావో అధికార ప్రాబల్యం మూలంగా ప్రపంచంలోని కమ్యూనిస్టులు చీలిపోయారు, విడిపోయారు. అంటే కమ్యూనిస్టుల బలం తగ్గిపోయిందన్న మాట!

"ఇదో ఈ పాము టోస్టని తినండి!" అనంటూ ఎన్ సేచింగ్ యువరాజ్ సూరీల ముందుకు ఒక పళ్ళాన్ని పెట్టాడు.

పాము టోస్ట్ అనగానే డిటెక్టివ్ లిద్దరికీ దేవినట్లయింది. బ్రెడ్ ముక్కలనూ మింగలేకపోయారు. వాంతి వచ్చినంత పనయింది. పాములోవున్న విషాన్ని తీసేసి టోస్ట్ చేస్తారని యువరాజ్, సూరీలకు తెల్సు. హాంగ్ కాంగ్ హోటళ్ళల్లోను పాము మాంసాన్ని అమ్ముతారు.

ఎన్ సేచింగ్ అమితానందంతో తినేస్తున్నాడు. యువరాజ్ చూస్తూ ఆగిపోయాడు. బ్రెడ్ మాత్రమే తిన్నారిరువురు. మంచినీళ్ళు త్రాగబోతే ఆ నీళ్లు తేయాకు వాసన వస్తున్నవి. కళ్ళు మూసుకుని తాగి, ఆకలిని చంపుకున్నారా డిటెక్టివ్ లు.

"మీరు ప్రొద్దున్నే ఏడుగంటలకే వెళ్ళిపోవాలి. కారు వస్తుంది. కారులో నేను విమానాశ్రయం వెళ్ళి

తున్నాను. విమానాశ్రయంనుండి మూ స్పెషల్ విమానాల దళం రహస్య సరిహద్దుకు చేరుకుంటున్నవి'' అని చెప్పాడు ఎన్ సేచింగ్.

''అలాగే వెళ్ళిపోతాం. మా గురించి మీరేమీ భయపడకండి'' అని చెప్పాడు యువరాజ్.

ఎన్ సేచింగ్ బెడ్ చూపాడు. బెడ్ మీద యువరాజ్ సూరీలు పడుకున్నారు. పడుకున్న యువరాజ్ తన మునివేళ్ళను సూరి భుజంమీద తట్టి సాంకేతికంగా చేయబోవు కార్యక్రమాన్ని వివరించాడు.

సూరి సరేనన్నట్టు తలాడించాడు. ఇంతలో ఎన్ సేచింగ్ గ్రాంఫోన్ రికార్డులను రేడియోగ్రాంలో పెట్టాడు.

ఆ రికార్డులు హిందీపాటలు మాదిరి వున్నవి. అవును. అవి హిందీపాటలు బాణీలో వున్నవి. చైనాలో ఇపుడు ప్రముఖ హిందీ పాటలను టేప్ లో రికార్డు చేసుకుని ఆ పాటల కనువుగా చైనా భాషలో పాటలు పాడి రికార్డులు తయారుచేసి అమ్ముతున్నారు. ఈ రికార్డులకే ఇపుడక్కడ గిరాకీ జాస్తి! ఆ పాటలు వింటూ ఎన్ సేచింగ్ నిద్రకు వెళ్ళిపోయాడు.

యువరాజ్ మెల్లగా లేచాడు. వూపిరి వుగ్గ పట్టుకుని చూస్తున్నాడు.

ఎన్ సేచింగ్ గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. యువరాజ్ మెల్లగా అతని ప్రక్కన నిలబడ్డాడు.

యువరాజ్ రెండు చేతులూ ఎన్ సేచింగ్ మెడను పట్టుకున్నవి. ఒక్క నొక్కు నొక్కాడు. కిక్ మన్నాడు. అంతే ఎన్ సేచింగ్ తల అటూ ఇటూ వూపి వాల్చేశాడు. గ్రహించిన యువరాజ్, ''సూరీ!'' అని పిలిచాడు.

సూరి ఆదరా బాదరా లేచి వచ్చాడు. సూరి ఎన్ సేచింగ్ ని గబగబ కట్టి పడేశాడు. అతనిని ఒక గదిలోకి

తీసుకెళ్ళి పడుకోబెట్టి వచ్చారు.

"ఆ తరువాతి కార్యక్రమం?" సూరడిగాడు.

"ప్రొద్దున్నే కారు వస్తుందని ఎన్ సేచింగ్ చెప్పాడు. ఆ కారులో నేను పైలెట్ లా మారి ఎక్కుతాను" అన్నాడు యువరాజ్.

"వద్దుసార్! మీరు ఎన్ సేచింగ్ కంటె పెద్దగా వున్నారు. వేషం మార్చినా తోటి పైలెట్లు ఎవరైనా పనిగట్టవచ్చు. గనక ఎన్ సేచింగ్ లా నేను తయారవుతాను" అన్నాడు సూరి.

యువరాజ్ తలాడించాడు. సూరి చెప్పినదానిలో సత్యముంది.

"అలాగే. నేనూ పైలట్ వేషంలోనే ఆ కారు డిక్కీలో ఎలాగో వస్తాను. మిగతా విషయాలు అక్కడే చూసుకొందాం!"

10

కారు పరుగులు తీస్తూంది. పెకింగ్ నగర వీధులను దాటింది. వైమానిక దళమున్న విమానాశ్రయంని ఆ కారు చేరుకుంది. అందరు పైలట్లు దిగేశారు.

ఎత్తైన కట్టడాలు. అక్కడక్కడ పహరా కాయు సైనికులు వున్నారు. సూరి తడబడిపోతున్నాడు.

యువరాజ్ ని కారు డిక్కీలోంచి రప్పించాలి. అటు యిటు చూశాడు. అక్కడక్కడ కొందరు నిలబడి వున్నారు. కార్లోనుండి దిగిన పైలెట్లు ఎటో వెళ్ళిపోతున్నారు. వాళ్ళను వదిలితే తనెటు పోవాలో తనకు తెలియదు. వాళ్ళతో వెళ్ళితే డిక్కీలో వున్న యువరాజ్ గతేమిటి? సూరి సందిగ్ధంలో పడిపోయాడు.

నోటిలో తడారిపోతూంది. డ్రైవర్ యెటో వెళ్ళి

పోయాడు. అతనువస్తే కారు తీసుకుని వెళ్ళవచ్చు.

సూరి ధైర్యం చేశాడు. ధర్మదేవతమీద భారం మోపాడు. భగవంతుని మనసులోనే ప్రార్థించి, డిక్కీ మీద మూడు తడవలు శబ్దం చేశాడు. సూరి అటు యిటు చూశాడు. ఎవరైనా చూస్తారేమో? భయంతో గడగడ వణికి పోతున్నాడు.

డిక్కీ మెల్లగా తెరుచుకుంది. ఛివాలున యువరాజ్ బయటపడ్డాడు. డిక్కీ మూసేశాడు.

మామూలు వ్యక్తుల్లా నవ్వుతున్నట్టు నటిస్తూ గబగబ నడిచారు. పైలెట్లల్లో కల్సిపోయారు.

ఎక్కడో వున్న స్పీకర్లోనుండి ఏవో ఆజ్ఞలు వచ్చినవి. పైలెట్లందరూ హడావిడిగా బయలుదేరారు. అందరితో బాటు యువరాజ్ సూరీలూ అటు బయలుదేరారు.

అక్కడ వరుసగా జెట్ ఫైటర్ విమానాలు ఆగి వున్నవి. చాలా విమానాలు గోచరిస్తున్నవి. పైలెట్లు తమ తమ విమానాలలోకి ఎక్కేస్తున్నారు.

సూరికి ఏ విమానంలో ఎక్కాలో అంతుపట్టలేదు. ఎవరూ ఎక్కని విమానం చూసి, సూరి ఆ విమానంలోకి ఎక్కేశాడు.

ఆ విమానాలన్నీ బయలుదేరాయి. బారులు తీరిన విమానాలు ఏకకాలంలో పరుగులు తీస్తూ పైకెగిరాయి. సూరి విమానాన్ని అతిచాకచక్యంగా నడుపుతున్నాడు.

చాలాసేపు ప్రయాణించాయి. కొంగల బారులా ఆ విమానాలు గగనంలో వెళ్ళుతున్నవి. ఆ విమానాలన్నీ రష్యామీద దాడి చేయడానికి సరిహద్దు ప్రాంతాలకు వెళ్లుతున్నవి.

సూరికి వైర్ లెస్‌లో విమానాలన్నీ దిగబోతూన్నట్టు మెసేజ్ అందింది. యువరాజ్‌ని ప్రశ్నార్థకంగా

చూశాడు. తప్పనిసరి ఆ విమానాలతోబాటు సూరి తన విమానాన్ని దింపి తీరాలి. మౌనంగా కూర్చునివున్న యువరాజ్ దింపమన్నట్టు సైగచేశాడు. విమానం డౌన్ అయింది.

యువరాజ్ గాజు కిటికీగుండా బయటకు చూశాడు. విమానాలన్నీ దిగుతున్నవి.

అది సైనిక విమానాశ్రయం! ఆ విమానాశ్రయంలో విమానాలన్నీ పరుగులు తీస్తూ-తమ వేగాన్ని తగ్గించుకుని వుసూరుమంటూ భూప్రదేశంమీద ఆగిపోయాయి.

యువరాజ్‌కు గుండెలు కొట్టుకుంటున్నవి. విమానాశ్రయం ఇదేనా? సరిహద్దు ప్రాంతం ఇదేనా? అంతుపట్టలేదు. తమతమ విమానాలనుండి పైలెట్లు దిగేస్తున్నారు.

సూరి అదురు బెదురులతో యువరాజ్‌ని చూశాడు.

"భయపడకు. గెట్ డౌన్! పైలెట్లందరితో కల్సిపోదాం" అంటూ యువరాజ్ దిగేశాడు. దిగిన యువరాజ్‌ని ఒకరో ఇద్దరో పైలెట్లు చూచినప్పటికి గమనించలేదు పరీక్షగా!

సూరిని దిగమన్నట్టు చూశాడు. సూరి భీవాలున దిగేశాడు.

ఆ విమానాశ్రయం అతి విశాలంగా వుంది. చాలా పెద్ద మైదానంలో నిర్మించి వున్నారు. కనుచూపు మేరలో ఏదో పట్టణమున్నట్టు లీలలో గోచరిస్తూంది. రివ్వన గాలి వీస్తోంది. ఆ విమానాలనుండి యూనిఫాంలో వున్న పైలెట్లు దిగి కార్యాలయంవైపు నడిచి వెళ్లుతున్నారు. ఎవరికి వాళ్లు మౌనంగా నడిచి వెళ్లుతున్నారు.

డిటెక్టివ్ లిద్దరూ గుంపులో గోవిందా అన్నట్టు వాళ్ళల్లో కలిసిపోయారు. పైలెట్లందరూ ఆఫీసులోకి చేరుకున్నారు. అందరూ ఆసీనులయ్యారు.

అక్కడకు ఎయిర్ మార్షల్ కాబోలు వచ్చాడు. అతను రాగానే అందరు మర్యాద సూచనగా తమ టోపీలను తీశారు. యువరాజ్ సూరీలు అందరిలాగా తమ టోపీలను తీశారు.

ఎయిర్ మార్షల్ పైలెట్లను వుద్దేశించి ప్రసంగం మొదలు పెట్టాడు. ఆ ప్రసంగంలో రష్యాను దూషిస్తున్నాడు. రష్యా అంటే పగ ద్వేషం వుట్టిపడేలా మాట్లాడుతున్నాడు. ఎన్ని అవాంతరాలు సంభవించినా ఎన్ని మరణాలు సంభవించినా రష్యామీద దాడిచేయడం మానకూడదు. రష్యా చైనా ప్రజలపట్ల అక్రమంగా నడుచుకుంటూంది. లేనిపోనివి కల్పించి పైలెట్లకు వుద్రేకం కల్పిస్తున్నాడు. పైలెట్లందరూ నిశ్శబ్దంగా ప్రసంగాన్ని విన్నారు. ఎయిర్ మార్షల్ వెళ్ళిపోయాడు.

పైలెట్లందరూ ముక్తకంఠంతో మావో జిందాబాద్ అని-చైనా వర్ధిల్లాలని-రష్యా డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు.

ఆ తరువాత ఏంచేస్తారో డిటెక్టివ్ లిద్దరికీ తెలియదు.

అందరూ బయటికి వచ్చారు. అక్కడ కొందరు సైనికులు ఒక్కొకరిని తనిఖీ చేయసాగారు. డిటెక్టివ్ లిద్దరి గుండెలు గడగడలాడిపోయాయి. తమ విషయం తెల్సిపోయింది వాళ్ళకు.

తప్పక పరుగెత్తవలసిన పరిస్థితి ఏర్పడిపోయింది. ఇద్దరూ పరుగు లంఘించారు. సైనికులు తరుముకుంటూ తుపాకులను పేల్చుకుంటూ వెంటబడ్డారు. యువరాజ్ సూరీలు క్రిందా మీదా పడి గోడు తీస్తున్నారు.

అలా విమానాశ్రయంలో పరుగెత్తుతున్నారు. వెనుక సైనికులు తుపాకులు మెషిన్ గన్ లు పేల్చుతున్నారు. యువరాజ్ సూరీలు బుల్లెట్స్ కు అందడంలేదు.

అక్కడ వరుసగా విమానాలు ఆగివున్నవి. సూరి వచ్చిన విమానమూ వుంది. ఆ విమానంలో యువరాజ్ సూరీలు ఎక్కేశారు. ఎక్కిందే తడవు విమానం బయలు దేరింది. హోరు పెట్టుకుంటూ స్పీడందుకుంది.

సైనికులు ఇపుడు తుపాకులు పేల్చడంలేదు. అలా పేల్చితే అక్కడ ఆగివున్న విమానాలకు ప్రమాదమని తెల్సు. అందుకే పేల్చలేరు. ఆ అదను యువరాజ్ సూరీలు బాగా వుపయోగించుకున్నారు.

డిటెక్టివ్ లిద్దరు వున్న జెట్ పైకెగిరింది.దూసుకు పోతూంది. ఎటు వెళ్ళాలి? ఏంచేయాలి? దిగ్విజయాన్ని ఎలా విడిపించాలి. వూహ కందడంలేదు.

విమానంలోని రాడార్ లో యువరాజ్ చూశాడు.

ఆ విమానాన్ని తరుముకుంటూ చాలా విమానాలు వస్తు న్నవి. ఆ విమానాలనుండి ఆ ఒక్క విమానం తప్పించు కోవడం దుర్లభం. అన్నీ యుద్ధ విమానాలు. ఆ యుద్ధ విమానాలు బాంబులు ప్రయోగించడం ప్రారంభిస్తే తమున్న విమానం భస్మమైపోతుంది. చివరకు బూడిద సైతము మిగలదు.

తరుముకు వచ్చే విమానాలు దగ్గర పడ్డవి. బాంబులు ప్రేల్చడం ప్రారంభించాయి. ఈ డిటెక్టివ్ లున్న విమా నాన్ని కూల్చివేయాలని విమానాలన్నీ స్పీడ్ అవుతున్నవి. ఆ గగన ప్రదేశమంతా విమానాల హోరుతో భీభత్సంగా వుంది. తమిద్దరూ ఇక ప్రాణాలతో బయటపడడం అసాధ్యమనిపించింది.

యువరాజ్ కు మెరుపులా ఒక ఆలోచన తట్టింది. విమానాన్ని స్టడీ చేశాడు. దవ్వున మేఘాల్లో దూసుకు పోతూంది. పైలెట్ స్థానంనుండి లేచాడు. ఆ విమా

నంలో వున్న పారాచూట్‌లను ఇద్దరూ అందుకున్నారు. గబగబ నడుముకు బిగించుకున్నారు.

“సూరీ! బి కేర్‌ఫుల్! విమానం అతివేగంగా వెళ్ళుతూంది. ఈ వేగంలో పారాచూట్ మూలంగా క్రిందికి దుమకడం కాస్త శ్రమగా వుంటుంది. పైగా మన విమానాన్ని తరుముకొచ్చే శత్రువిమానాలు మన పారాచూట్లకు గుద్దుకోవచ్చు. ప్రమాదం జరగకుండా జాగ్రత్త పడాలి. ఇపుడు మన విమానం కారుమబ్బుల్లో పయనిస్తూంది. కమాన్ క్విక్, మబ్బులు మన్ని కాపాడొచ్చు.”
ఆనంటూ యువరాజ్ క్రిందకు దుమికేశాడు. వెను వెంటనే సూరి కూడా దుమికేశాడు.

చాలా క్రిందివరకు పల్టీలు కొట్టారు. పారాచూటులు విప్పుకున్నవి. గాలిలో తేలియాడుతున్నవి. క్రిందకు దిగుతున్నవి.

శత్రు విమానాలు హోరు పెట్టుకుంటూ ఖాళీగా వెళ్ళే విమానం వెంటబడి దూసుకు వెళ్ళినవి. బాంబులు ప్రేల్చినవి. ఖాళీజెట్ గగనంలో తునాతునకలై మంటలు వెదజల్లుతూ, నల్లటి పొగలు గక్కుతూ ధగ్ధమైపోయింది.

11

కారు మేఘాలనుండి పారాచూట్లు క్రిందకు దిగాయి. క్రిందకు చూచారు. ఎక్కడో లీలగా కొన్ని ఇళ్ళు కనబడుతున్నవి. ఆ యిళ్ళను చూడగానే గ్రామమై వుంటుందని యువరాజ్ వూహించాడు.

దిగే గాలిగుమ్మటాలను విమానాలనుండి పైలెట్లు తిలకిస్తారేమోనని భయంగానే వుంది. పారాచూట్లు దిగుతున్నవి. శత్రుదేశంమీద గాలిలో తేలియాడుతున్నారు.
రెండు పారాచూట్లు భూప్రదేశానికి చేరువయినవి.

ఇద్దరూ సిద్ధంగా వున్నారు. వారిరువురు ఆ చైనా గ్రామానికి మూడు ఫర్లాంగుల దూరంలో దిగారు!

దిగీ దిగగానే గబగబ పారామాట్లను మడచి ప్రక్కనున్న పొదలవైపు గిరాటు వేశారు. గబగబ నడవడం ప్రారంభించారు.

ఇపుడేం చేయాలి? పైలెట్లనుండి తప్పుకున్నారు. ప్రాణాలు కాపాడుకున్నారు. అయితే దిగ్విజయం ఎక్కడవున్నారు? తెల్సుకునేదెలా?

అలా నడిచి గ్రామానికి చేరువయ్యారు. గ్రామం చేరువగానే తమ పైలెటు వేషాలను తీసేశారు. మామూలు చైనా వ్యక్తుల్లా తయారై గ్రామంలోకి బయలుదేరారు.

ఆ గ్రామంలో జనం మిక్కుటంగా వున్నారు. కిట కిట లాడిపోతున్నారు. అక్కడక్కడ గుడారాలున్నవి. జనం విపరీతంగా వున్నారు. స్త్రీ పురుషులు, యువతీ యువకులు, బాలబాలికలు ఒకటే సందడిగా వుంది. ఆ గ్రామంలో అంతమంది ఎందుకున్నారో అంతుపట్టలేదు.

డిటెక్టివ్ లిద్దరూ ఒకరి ముఖాలు ఒకళ్ళు చూసుకున్నారు.

ఆ గ్రామంలోకి ప్రవేశిస్తే తమని కనుగొంటారా? అంత మందిలో కల్సిపోవడం సులభమనిపించింది. యువరాజ్ సూరీలు మామూలు వ్యక్తుల్లా నడుస్తూ గ్రామంలోకి అడుగుపెట్టారు.

ఎవరు అంతగా వాళ్ళను పట్టించుకోలేదు. అక్కడ తిరుగాడే వ్యక్తులను చూస్తూవుంటే ఏమీ బోధపడడం లేదు. చాలా చిన్న గ్రామమది. ఆ గ్రామంలో నివసించు జనాభాకంటే కొన్ని రెట్లు అధికంగా వున్నారు. ఎందుకు?

వీధులలో జనం అక్కడక్కడ నిలబడి, కూర్చుని పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు. ఆ గ్రామంలోను

సైనికుల కాపలా వుంది.

సైనికులను తప్పుకుని ఇంకా పైకి నడిచారు. ఒక వృద్ధుడు తాపీగా చుట్ట పీలుస్తూ ఒంటరిగా కూర్చుని వున్నాడు. అతని దగ్గర కెళ్ళి యువరాజ్ సూరీలు కూర్చున్నారు. ఇద్దర్నీ చూచిన వృద్ధుడు, ఎవరన్నట్టు చూశాడు. ఆ వృద్ధుడు చూచిన చూపులలో ఏదో అసంతృప్తి ఇమిడివుంది.

"తాత గారూ!..." సంబోధించాడు యువరాజ్. విచిత్రంగా చూశాడా వృద్ధుడు. చైనా వ్యక్తి అయితే కామ్రేడ్ అని పిలిచివుండాలి.

"ఎవరు మీరు?" ప్రశ్నించాడు వృద్ధుడు.

"మన చైనా దేశం ఇప్పుడు సైనిక శిబిరంలా తయారౌతూంది. ఎందుకు?" అడిగాడు యువరాజ్.

యువరాజ్‌ని తీక్షణంగా చూశాడు వృద్ధుడు.

"చెప్పండి" అన్నాడు సూరి.

"ముందు మీ రెవరో చెప్పండి" అడిగాడు వృద్ధుడు.

"ప్రక్క గ్రామవాసులం!!"

"మీకు నిజంగా తెలియదా?"

"తెలియదు. ఈ గ్రామంలో ఇంతమంది జనం ఎందుకున్నారు?" అనడిగాడు యువరాజ్.

"రష్యా విమానదాడి చేస్తే-దాడికి అనువైన ప్రదేశాలలో వున్న పట్టణాలను కాపాడడానికి మావో పట్టణాలను ఖాళీ చేయించి, ప్రజలను గ్రామాలలోకి తరుముతున్నాడు. కొన్ని పట్టణాలలో విమానదాడి రక్షణార్థమై కందకాలను త్రవ్వించారు" అని చెప్పాడు వృద్ధుడు.

యువరాజ్ సూరీలు ఆశ్చర్యంగా చూశారు.

"కొన్ని ఫ్యాక్టరీలు, పారిశ్రామిక కేంద్రాలు మారుమూల చోట్లకు తరలించబడ్డాయి. సరిహద్దు ప్రాంతా

లలో కొన్నిచోట్ల నివసించు వారికి కొన్ని యుద్ధ తంత్రాలను నేర్పించి వున్నారు. దేశం మావో చేతిలో కీలుబొమ్మై యుద్ధదాహంతో కొట్టుకులాడిపోతూంది” అనన్నాడా వృద్ధుడు బాధగా.

“ఎందుకు?”

“ఆ మావోకే తెలియాలి. సామాన్య ప్రజలలో సరిహద్దు ప్రాంతాలలో యుద్ధం వచ్చేసిందని భీతికల్పించి, అలజడి రేపి సైన్యంలో చేరమంటున్నాడు. ఇండియా తరువాత ఇపుడు సోదర కమ్యూనిస్టు దేశమైన రష్యాతో యుద్ధానికి తలపడి వున్నారు” అని చెప్పాడు వృద్ధుడు.

యువరాజ్ ఆశ్చర్యాన్ని ప్రకటించాడు.

“ఈ వూళ్ళో సైన్యంలోకి మనుషులను తీసుకుంటున్నారా?” అడిగాడు యువరాజ్.

“ఆఁ...ఇంకా పైకి వెళ్ళండి” చెప్పాడు వృద్ధుడు.

యువరాజ్ సూరీలు లేచారు. వృద్ధునివద్ద శెలవు తీసుకుని బయలుదేరారు. ఇక ఆ వృద్ధుని ఏమైనా ప్రశ్నలడిగితే అనుమాన పడవచ్చు. మెల్లగా యువరాజ్ సూరీలు నడవడం ప్రారంభించారు.

వీధులనిండా జనమే!! ఇళ్ళన్నీ కిటకిటలాడుతున్నాయి. పిల్లాజల్లాతో కిటకిటలాడుతూ వున్నారు. ఆ ఏర్పాట్లన్నీ తిలకిస్తూ వుంటే రష్యాతో యుద్ధం చేయడానికి చైనా తయారుగా వుందని తెలుస్తూంది. చైనా అణ్వాస్త్ర నిలయాలు సింకియాంగ్ లో వున్నవి. రష్యా అణ్వాస్త్ర దాడి జరిపితే ప్రతిఘటించడానికి తగిన పథకాలను సిద్ధపరచుకొని వుంది. చైనా సైనికబలం ప్రపంచంలోనే పెద్దది.

యువరాజ్ సూరీలు నడుస్తూ ఆ వీధి చివరకు చేరుకున్నారు. అక్కడ—

సైన్యంలో చేర్చుకొనువారు, చాలామందిని రిక్రూట్ చేస్తున్నారు. తనెలాగూ సైన్యంలో చేరాలి. ఆ సైన్యాన్ని సరిహద్దు ప్రాంతానికి తరలించుతారు. గనుక కేవలం మామూలు సైనికుడిగా వుండి దిగ్విజయం ఎక్కడ వుండేది ఆచూకీ తీయాలనుకున్నాడు యువరాజ్.

"సూరీ మనద్దరం ఇప్పుడు సైన్యంలో చేరబోతున్నాం. మనం చేరిన సైన్యాన్ని సరిహద్దు ప్రాంతాలకు పంపుతారు. సైన్యంలో సైనికుల్లా నటిస్తూ దిగ్విజయాన్ని ఎక్కడుండేది కనుగొనాలి. నా అనుమానం దిగ్విజయాన్ని సరిహద్దు ప్రాంతంలో ఏ స్థావరంలోనో వుంచి వుంటారని. దిగ్విజయం వద్ద వ్యూహాలు పన్నుమని చైనీయులు బలవంతం పెడుతూ వుండొచ్చు. చైనా సైనికంగా పురోభివృద్ధి అతిగా సాధించింది, ఇటువంటి సమయంలో దిగ్విజయం వ్యూహాలు తోడయితే చైనా రష్యామీద యుద్ధం ప్రకటిస్తుంది" చెప్పాడు యువరాజ్.

"అలాగే సార్! సైన్యంలో చేరుదాం. మన శాయశక్తులా ప్రయత్నించి దిగ్విజయాన్ని కనుగొందాం!" సూరన్నాడు.

ఇద్దరూ రిక్రూట్ చేయు అధికారుల వైపు నడిచారు. వాళ్ళేమి అడుగుతారో, ఏం జవాబు చెప్పాలో ఇద్దరు డిటెక్టివ్‌లు వూహించి పెట్టుకున్నారు. సైన్యంలో చేరడం, అందులో చైనాలోని ప్రస్తుత పరిస్థితులబట్టి అతిసులభమైన విషయం!

12

అదొక స్పెషల్ ట్రయిన్!

ఆ రైలుబండి నిండా సైనికులున్నారు. సైనికులున్న రైలు సరిహద్దు ప్రాంతాలకు వెళ్ళుతూంది. ఆ రైలులో సైనికులు కిటకిటలాడిపోతున్నారు.

డిటెక్టివ్ యువరాజ్, అసిస్టెంట్ సూరీలు ఒక మూలగా కూర్చొనివున్నారు. రైలు వెళ్ళుతూంది.

రైలు రెండు రోజులు ప్రయాణించి ఆగింది.

సైనికులంతా దిగుతున్నారు. అక్కడక్కడ సైనిక స్థావరాలు కళ్ళబడినవి.

దిగ్విజయాన్ని ఏ స్థావరంలో వుంచి వుంటారు? ఏదో ఓ స్థావరంలో వుంచి వుంటారన్న తన అంచనా తారు మారు కాకూడదని భగవంతుని ప్రార్థించుకున్నాడు యువరాజ్!

సైనికులంతా చేరవలసిన చోటుకు చేరుకున్నారు. అదంతా కొండల ప్రదేశం.

అక్కడ అంతకుముందే కేంద్రీకరించబడివున్న జాతీయ ప్రతిఘటన దళాలు వున్నవి. ఆ దళాలకు అండగా మూక వుమ్మడిగా సైన్యాలను తరలించింది. తరలించిన సైన్యంలో యువరాజ్ సూరీలు వున్నారు.

సైనికాధికారులు ఆదేశాలిస్తున్నారు. ఆ ఆదేశాల ప్రకారం రష్యాతో యుద్ధం చేయడానికి పూనుకోవాలని, సిద్ధంగా వుండాలని, ఏ క్షణంలోనైనా యుద్ధం ప్రారంభమవుతుందని సారాంశం యిమిడి వుంది.

యువరాజ్ గుండెలు గుబగుబలాడిపోయాయి. చైనా రష్యాలు యుద్ధానికి తలపడితే చైనా సైన్యంలో ఉన్న తమకు ప్రమాదం సంభవించవచ్చు. ఇపుడేం చేయాలి?

యుద్ధం ప్రారంభమయితే అణ్వాయుధాలు ఉపయోగిస్తారు. అణ్వాయుధాలు ఉపయోగిస్తే ప్రపంచంలో ఏ ఖండమూ మిగలదు అణుయుద్ధం ప్రారంభమయితే జరుగబోయే విపత్కారం తెలియని మానవుడు లేదు.

మావో యుద్ధాన్ని ఎందుకు కోరుకుంటున్నాడు? యువరాజ్ కు అంతుపట్టలేదు.

సైనికాధికారులు కమాండింగ్ చేస్తున్నారు. యువరాజ్ సూరీలు స్టెన్‌గన్‌లను పట్టుకుని ఆయత్తమవుతున్నారు. యుద్ధం ప్రారంభమవుతుందా? అక్కడున్న మిలిటరీలో నుండి తాము బయటపడేదెలా? దిగ్విజయం ఎక్కడుందేది తెల్సుకునే దెలా?

కొన్ని లక్షలమంది సైనికులను మిలటరీ అధికారులు అజమాయిషీ చేస్తున్నారు. ప్రతి సైనికుడు రష్యా సైన్యాన్ని తిప్పికొట్టడానికి సిద్ధంగా వున్నాడు.

అటువైపు రష్యా సైనికులూ—సిద్ధంగా వుండి వుంటారని యువరాజ్ తలపోసాడు.అయితే రష్యా సైనికులూ-చైనా సైనికులు సరిహద్దు ప్రాంతంలో తలపడడానికి ఉరుముతూ నిలబడివున్నారు.

అంతర్జాతీయ సరిహద్దుకు ఆవలివైపు రష్యన్లు బారులు తీరి నిలబడి వుండడం లీలగా గోచరిస్తూంది. ఈవలివైపు చైనీయులు సర్వసన్నద్ధులై వుండడం తెలుస్తూనే వుంది.

ఏ ఒక్క చిన్న పొరబాటు ఎవరుచేసినా యుద్ధం ప్రారంభం కావడానికి సరిహద్దు ప్రాంతంలో పేలబోయే అగ్నిపర్వతంలా కాచుకుని వుంది.

యువరాజ్ సూరీలున్న దళాన్ని నడుపు కమాండర్ సేనలను తనిఖీచేస్తూ వస్తున్నాడు. డిటెక్టివ్‌లిద్దరూ ప్రక్క ప్రక్కనే నిలబడివున్నారు. వారు నిలబడివున్న చోట పొదలు, పెద్ద బండరాళ్ళు వున్నవి. కమాండర్ని చూడగానే యువరాజ్‌కు తళుక్కున ఓ ఆలోచన తట్టింది.

సూరికి కన్ను గీటాడు. అక్కడిచేయు సాహసం ఎంతటి ప్రమాదకరమో మరువలేదు. అటు యిటు చూశారు. తోటి సైనికులు స్పష్టంగా కనబడడం లేదు. చెట్లు చేమలు, రాళ్ళు రప్పలు, అడ్డంగా వున్నవి.

కమాండర్ అటు రాగానే డిటెక్టివ్‌లిద్దరూ ఏకమ్మ

డిగా విరుచుకు పడ్డారు. ఆ ఇరువురి బలమైన చేతులలో కమాండర్ అటుయిటు కదలలేక పోయాడు. వాళ్ళు ఏదో చేస్తున్నారని వూహించేలోపే ఎక్కడో దెబ్బ తగలడం స్పృహ పోవడం జరిగిపోయింది.

కమాండర్ని యువరాజ్ బండల చాటుకు ఈడ్చుకెళ్ళాడు. సూరి మరెవరైనా వస్తారేమో గమనిస్తున్నాడు. ఏ మాత్రం చప్పుడైనా-రష్యా సైన్యం కాల్పులు ప్రారంభించవచ్చు. ఎవరైనా చూస్తే తమని నిలువునా కాల్చి పారేస్తారు. సూరి వూహించి-అతి మెలుకువగా వున్నాడు.

యాభైలక్షల చైనా సైన్యం మధ్య యువరాజ్, తనూ చేయు సాహసం వివేకమైనది కాదు. కానీ చేయక తప్పదు. యువరాజ్ తన పనిని పూర్తిచేసుకుని సూరి ప్రక్కన నిలబడ్డాడు.

డిటెక్టివ్ యువరాజ్ ఇప్పుడు కమాండలాగున్నాడు.

"తరువాతి కార్యక్రమం?" అడిగాడు సూరి.

"కమాండర్‌గా స్థావరాలలోకి వెళ్ళి వెదుకుతాను. దిగ్విజయం ఎక్కడుందేది ఆచూకీ తీస్తాను."

"నేనేం చేయాలి?" అడిగాడు సూరి.

"అంతుపట్టడం లేదు సూరీ! నీ విక్కడుంటం అపాయం! ఇక్కడనుండి తప్పుకుని వెనుకకు వెళ్ళడం కష్టం! నువ్వు అంతర్జాతీయ సరిహద్దును దాటుకుని చైనా భూభాగం నుండి రష్యాలోకి ప్రవేశించు" చెప్పాడు యువరాజ్.

"ఇటువంటి పరిస్థితులలో చైనాలోనుండి రష్యాలోకి ఎలా ప్రవేశించడం? రష్యా సేనలు బారులు తీరివున్నవి. అనుమానం కల్గినా తుపాకులు పేల్చుతారు" అన్నాడు సూరి.

"వేరు మార్గం గోచరించడంలేదు. కమాండర్‌లా నటిస్తాను. దిగ్విజయాన్ని కనుగొని తీసుతాను. నువ్వు

రహస్యాలో కల్పి తలదాచుకో. నేనెలాగూ దిగ్విజయంతో వస్తాను," చెప్పాడు యువరాజ్.

"మీ రొక్కరు ఈ శత్రువుల మధ్య...?! నా సహాయం అవసరం కావచ్చు," నసిగాడు సూరి.

"ఫరవాలేదు సూరి. దిగ్విజయం తోడవుతాడు."

"దిగ్విజయం ఎక్కడుండేది తెలియలేదు."

"తెల్సుకుంటాను. నువ్వు జాగ్రత్తగా రహస్యాలో ప్రవేశించాలి."

"అలాగే సార్! నా శాయశక్తులా ప్రయత్నించి రహస్యాలో ప్రవేశించడానికి సాహసిస్తాను."

"ధర్మం, న్యాయం, నీతి మనవైపు వున్నంత కాలం మన కెటువంటి ఆపద సంభవించదు."

"రహస్యాలోకి చేరాక మిమ్ములను కల్సుకునేదెలా?"

"మన భారతదేశ రాయబార కార్యాలయంలో కల్సుకుందాం!" చెప్పాడు యువరాజ్.

13

డిటెక్టివ్ యువరాజ్ సైనిక కమాండర్‌లా నటిస్తూ తనఖీ చేయు వానిలా నడవడం ప్రారంభించాడు. సైనికులు విపరీతంగా వున్నారు. ప్రతి సైనికుడు తుపాకులు పట్టుకుని సిద్ధంగా వున్నారు. కమాండర్ రావడం గమనించిన సైనికులు భయభక్తులు ప్రదర్శిస్తున్నారు.

యువరాజ్ నడుస్తున్నాడు. మార్గమంతా ముళ్ళ పొదలు, రాళ్ళతో నిండివుంది. నడవడానికి కష్టంగావుంది.

"కామ్రేడ్! లెఫ్టినెంట్ పిలుస్తున్నారు" అనంటూ ఒక సైనికుడు వచ్చాడు.

యువరాజ్ గంభీరంగా ముఖం పెట్టి, "పద" అనంటూ, ఆ సైనికుని వెనుకాల నడవడం ప్రారంభించాడు.

"రాళ్లు, గుట్టలు, పొదలు, చెట్లు గుబురుగా వున్నవి.

వాటిగుండా ఆ సైనికుడు జోరబడి ముందుకెళ్లుతున్నాడు.

యువరాజ్ మనసు పరిపరివిధాల పోతూంది. లెఫ్టినెంట్ ముందు ఎలా నటించాలి? అతనేం అడుగుతాడు? తన గుట్టు బయట పడుతుందా? ప్రాణాలతో బయట పడగలడా? దిగ్విజయం కనబడతాడా?

స్థావరం అల్లంతదూరంలో కనబడుతూంది. యువరాజ్ కు భయంగానే వుంది. ఆ స్థావరంలో సైనికులు సైనికాధికారులు తిరుగాడుతున్నారు. చాలామంది వున్నారు. అందరూ యువరాజ్ ని చూశారు. యువరాజ్ గబగబ నడుస్తూ స్థావరంలోనికి ప్రవేశించాడు.

లెఫ్టినెంట్ ఆసీనుడై వున్నాడు. యువరాజ్ సెల్యూట్ చేశాడు.

"కామ్రేడ్! దిగ్విజయం వ్యూహాలు పన్ని యివ్వడం లేదు. ఈవేళ వ్యూహం పన్ని యివ్వకపోతే దిగ్విజయాన్ని చంపేయాలి. వెళ్ళి మరొకతడవ అడిగిచూడు" చెప్పాడు లెఫ్టినెంట్.

యువరాజ్ ఆశ్చర్యపోయాడు.

దిగ్విజయం వున్న స్థావరానికే తను రావడం_ తనకు అదృష్టం కల్సివచ్చిందని సంతోష పడ్డాడు.

"యస్ కామ్రేడ్!" అనంటూ యువరాజ్ సెల్యూట్ కొట్టి లోపలకు ప్రవేశించాడు.

దిగ్విజయం వాడిన ముఖంతో వుసూరుమని కూర్చొని వున్నాడు. అతనిచుట్టూ సైనికులు సాయుధులై నిలబడి వున్నారు. అతని ముందుబల్లమీద వివిధ రకాల మాప్ లు వున్నవి. దిగ్విజయాన్ని నానాహింసలు పెట్టివున్నట్లు అతని శరీరంమీద గాయాలు, మచ్చలు తెలియజేస్తున్నవి.

"మీరంతా వెళ్ళండి!" ఆజ్ఞాపించాడు యువరాజ్.

అక్కడున్న సైనికులు వెళ్ళిపోయారు. యువరాజ్

అటుయిటు చూసి ఎవరూ లేరని నిర్ధారణ చేసుకున్నాడు. గుండెలు అతివేగంగా కొట్టుకుంటున్నవి.

"మిష్టర్ దిగ్విజయం! నేను డిటెక్టివ్ యువరాజ్ ని. మిమ్మల్ని విడిపించడానికి నేను భారతదేశం నుండి వచ్చాను" అని యువరాజ్ మెల్లగొంతుతో అన్నాడు.

దిగ్విజయం ఆశ్చర్యవంతుడై యువరాజ్ ని కళ్ళార్పకుండా చూస్తూ వుండిపోయాడు.

"మీరెలా రాగలిగారు?" ఆశ్చర్యాన్నుండి తేరుకున్న దిగ్విజయం అడిగాడు.

"ఎలాగో వచ్చాను. ముందు ఇక్కడనుండి తప్పే మార్గమాలోచించాలి" అని యువరాజ్ చెప్పాడు.

"ఇక్కడనుండి బయటపడడం అసాధ్యమైన పని మిస్టర్ యువరాజ్! డిటెక్టివ్‌లు యిద్దరు నా కొరకు చైనాలోనికి ప్రవేశించారని తెల్సుకున్న సైనికులు యిప్పుడు బాగా కట్టుదిట్టాలు చేసివున్నారు. రెండు మూడు తడవలు తప్పించుకోడానికి ప్రయత్నించాను. సాధ్యం కాలేదు. మీరు వచ్చారని తెల్సు. కానీ, నా దగ్గరకు రాలేరని వూహించాను," చెప్పాడు దిగ్విజయం.

"మీరు సైనికాధికారులకు ఏవైనా వ్యూహాలు యిచ్చారా?" అడిగాడు యువరాజ్.

"లేదు. చచ్చినా యివ్వను" నా బొందిలో ప్రాణమున్నంతవరకు చెప్పను" దిగ్విజయం గొంతులోనుండి కాఠిన్యంతో బాటు దృఢనిశ్చయమూ వూడిపడింది.

"చాలా మంచిదండి! ఇక్కడనుండి బయటపడడం గురించి మనమాలోచించాలి."

"ఎలాగు?"

"ఈ స్థావరం ఎక్కడుంది?" అడిగాడు యువరాజ్.

"చైనా అంతర్జాతీయ సరిహద్దు ప్రాంతంలో వుంది."

"నా అసిస్టెంట్ సూరిని రష్యాలోనికి వెళ్ళిపొమ్మని ఆదేశించాను. మన ప్రభుత్వం—రష్యా ప్రభుత్వంతో మనలను గురించిన విషయాలను తెలియపరచి వుంటుంది. గనక రష్యాలో ప్రవేశిస్తే మనకేటువంటి యిబ్బందీ వుండదు. పైగా రష్యా ప్రభుత్వ సహాయమూ మనకు లభిస్తుంది" చెప్పాడు యువరాజ్.

"ఇప్పుడు రష్యాలోకి ఎలా ప్రవేశించడం?" దిగ్విజయం అడిగాడు.

"అదే మనమాలోచించాలి."

"సాధ్యం కానిపని. చైనీయుల బారినుండి తప్పుకోవడం క్షణక్షణమూ గండం!"

లెఫ్టినెంట్ భయంకరంగా నవ్వుతూ లోపలికొచ్చాడు. యువరాజ్, దిగ్విజయాలను సాయుధులగు సైనిక భటులు మిషన్ గన్‌లు పట్టుకుని, గురిపెట్టి చుట్టుముట్టారు.

ఆ ప్రమాదం ఎటువంటిదో వూహించుకోగానే యువరాజ్ నిర్జీవుడై నీరైపోయి నిలబడిపోయాడు. కదలడానికి వీల్లేదు. తమచుట్టూ సాయుధులగు సైనికులు. దిగ్విజయం శవంలా మారిపోయి యువరాజ్‌ని దీనంగా చూస్తూ వుండిపోయాడు.

"మిస్టర్ యువరాజ్! మీ సాహసానికి నా జోహార్లు. మీరు కమాండర్ని పడగొట్టగానే నాకర్థమైంది. అందుకే పిలిపించాను. పిలిపించి దిగ్విజయం వద్దకు పంపాను. మీ అసిస్టెంట్ సూరి ఏమయ్యాడో అంతుపట్టలేదు," అన్నాడు లెఫ్టినెంట్.

ఎంత తెలివి తక్కువ పనిచేశాడో తలచుకోగానే యువరాజ్ తననితాను నిందించుకున్నాడు. శత్రువుల వ్యూహం అభేద్యమైనది. తనిపుడు ఎలా బయటపడడం?

తనని, దిగ్విజయాన్ని మెషన్ గన్‌లతో చుట్టుముట్టిన

సైనికులను అలా తిలకించాడు యువరాజ్. కదిలితే నిర్దాక్షిణ్యంగా కాల్చేస్తారు.

లెఫ్టినెంట్ యువరాజ్ కెదురుగా వచ్చి నిలబడ్డాడు. "ఇక మిమ్ములను ప్రాణాలతో వదిలిపెట్టకూడదు. మీరు కనబడగానే చంపేయమని ఆజ్ఞ. ఊc... బయటకు తీసుకెళ్ళి చంపేయండి!!" ఆజ్ఞ జారీచేశాడు.

14

యువరాజ్ అటు వెళ్ళగానే సూరి చేతిలో గన్ పట్టుకుని ఆలోచనలో పడిపోయాడు.

తనిపుడు రష్యాలోకి ప్రవేశించడం ఎలా?

రష్యాలోకి ప్రవేశించడం మాటలుకాదు. అందునా చైనా భూభాగంనుండి సరిహద్దు దాటి రష్యా గడ్డమీద కాలుమోపడం అనేది అసాధ్యమైన పని!

రష్యన్లు సర్వసన్నద్ధులై చైనీయుల మీదకు దాడి జరపడానికి చైనా దాడిని ఎదుర్కొనడానికి పొంచి వున్నారు. ఇటువంటి సమయంలో తను ఈ వైపునుండి ఆ వైపుకు వెళ్ళడం ఎంత భయంకరమైనదో తెల్సు. కానీ వెళ్ళాలి. ఎలా?

సూరి ఏవేవో ఆలోచిస్తూ చీకటి పడేంతవరకు అలాగే లోటి సైనికుల్లా-ప్రక్కనున్న పొదలలోకి దూరి ఎవరికీ కనబడకుండా దాగి వుండాలనుకున్నాడు. ఇంతలో—

కొందరు సైనికులు ఎవరినో గాలిస్తూ వస్తున్నారు. సూరి ఆలస్యం చేయలేదు. ఛివాలున పొదలలోకి దూరి దాగుకునేశాడు. ఆ సైనికులు ఎవర్ని వెతుకుతున్నారు? తననా? తననైతే యువరాజ్ విషయం పసిగట్టి వుండాలిగా? యువరాజ్‌కు ఏదైనా ఆపద సంభవించిందా? సూరి గుండెలు ఢమఢమలాడుతున్నవి.

అటు యిటు తిరిగిన సైనికులు వెళ్ళిపోయారు. తన

కోసమే వాళ్లు వచ్చారని సూరి గ్రహించుకున్నాడు. అంటే తన సంగతి, యువరాజ్ సంగతి చైనీయులకు తెల్సివుండాలి. గనక ఇపుడు తనేం చేయాలి? ఆయన చెప్పిన విధంగా తను చేయాలి. గనక తను రష్యాలోకి ప్రవేశించాలి, అనుకున్నాడు సూరి.

చీకటి అలుముకుంది! మెల్లగా పొదలనుండి బయటకు వచ్చాడు. ముందుకెళ్ళాలి. చాలా దూరం వెళ్ళాలి. అలా వెళ్ళితే బారులు తీరిన రష్యా సేనలు ఎదురవుతాయి.

సాహసించాలి. తప్పదు! సూరి ధైర్యం చేశాడు.

బోర్లా పడుకున్నాడు. చేతులకు ముళ్లు గ్రుచ్చుకుంటున్నవి. బండల చాటున, ముళ్ళ పొదలగుండా, చెట్టు చేమలగుండా భూమికంటుకుపోయి ప్రాకడం మొదలు పెట్టాడు. చీకటి సూరికి బాగా వుపకరించింది. కొద్దిగా చలిగావుంది. రాళ్లు రప్పలు, ముళ్ళు అడ్డంవచ్చినా సూరి సమాళించుకుని ప్రాకుతూ వెళ్లుతున్నాడు.

తను చైనా సేనలను వదలి చాలాదూరం వచ్చాడని వూహించిన సూరి మెల్లగా లేచి నిలబడ్డాడు. అటు యిటు చూశాడు. కళ్ళకు ఏమీ కనబడడంలేదు.

సూరి రష్యా, చైనా సేనల మధ్యకు చేరుకున్నాడు. ఏ సేనలు అనుమానించినా తుపాకులు ప్రేల్చుతారు.

సూరి ఆ రాళ్లురప్పల మధ్య నడవడం ప్రారంభించాడు. నడిచేటపుడు బూట్లచప్పుడు వస్తూంది. వాటిని వదిలేశాడు. అక్కడున్న చెట్లు, చేమలు-పొదలు మధ్యపడి ఆయాస పడకుండా గబగబా నడుస్తున్నాడు సూరి.

అది కింగన్ పర్వతశ్రేణుల ప్రాంతం. దట్టమైన అడవి. క్రూర మృగాలు ఏవైనా మీద పడవచ్చని భయంగావుంది. విష జంతువులేవైనా కాటు వేస్తాయేమో?

సూరి అన్నిటికీ తెగించి నడుస్తూనే వున్నాడు. ఆ

అడవులలో పడి ముందుకు చీకటిలో రష్యా భూగడ్డమీద కాలుమోపడానికి నడిచి నడిచి అలసిపోయాడు. ఎంత దూరం నడిచాడో అంతుపట్టలేదు. తూర్పు కాంతిరేఖలు ఆకాశంలోని చీకటిని చీల్చుకుంటూ ప్రవేశించసాగాయి.

ఇక నడిచి వెళ్ళడం మంచిది కాదని అనుకున్నాడు. చైనీయులను వదలి రష్యన్లతో కలియబోతున్నాడు. వేషం, రూపురేఖలు మార్చుకోవాలనుకుని కూర్చున్నాడు.

కూర్చుని బడలికను తీర్చుకుంటూ రష్యా యువకునిలా తయారయ్యాడు సూరి. గబగబ రాళ్ళమధ్య పడి పాములా ప్రాకడం ప్రారంభించాడు.

వెలుతురు రాకముందే తను రష్యన్లలో కల్సిపోవాలి. లేనిచో ప్రమాదం! ముందుకు ప్రాకుతూ వెళ్లుతున్నాడు.

ఆ సమయంలో మిలట్రీ సరఫరాలు అందించి తిరిగొస్తున్న ఖాళీ ట్రక్కు కనిపించింది. సూరి ఒక్క ఉదుటన దాంట్లోకి ఎక్కి కూర్చున్నాడు.

15

యువరాజ్ చుట్టూ సైనికులు తమ మిషన్ గన్‌లతో దగ్గరవుతున్నారు. లెఫ్టినెంట్ తప్పుకోబోతున్నాడు. యువరాజ్ ఆలస్యం చేయలేదు. ఖడ్గమృగంలా లెఫ్టినెంట్‌ని ఢీకొట్టుకున్నాడు. లెఫ్టినెంట్ గొంతుచుట్టూ తన కుడిచేతిని చుట్టి లెఫ్టినెంట్ వెనుకకు వెళ్లాడు. లెఫ్టినెంట్ ఇప్పుడు యువరాజ్‌కు కవచంలా వున్నాడు.

సైనికులు, దిగ్విజయం స్తంభీభూతులై నిలబడిపోయారు, యువరాజ్ సాహసచర్యకు.

"కామ్రేడ్స్!! మీ చేతులలోని గన్‌లను వెంటనే క్రింద పడవేయండి. లేదా మీ లెఫ్టినెంట్‌ని గొంతు నులిపి చంపేస్తాను" అని యువరాజ్ గర్జించాడు. సైనికులందరూ ఒకరి ముఖాలు ఒకళ్ళు చూసుకున్నారు.

లెఫ్టినెంట్ మెడచుట్టూ యువరాజ్ వుక్కు హస్తం బిగించుకుపోతూంది. కనుగ్రుడ్లు వెళ్ళుకువస్తున్నవి.

"మిస్టర్! మీ సైనికులకు ఆజ్ఞాపించు. లేదా నిర్దాక్షిణ్యంగా పీకనొక్కి చంపేస్తాను" అనంటూ యువరాజ్ తన చేతిని యింకా గట్టిగా అదిమాడు.

లెఫ్టినెంట్ ఆబాధను ఓర్చుకొంటూనే తన కళ్ళతో సైగ చేశాడు. సైనికులు తమ గన్ లను క్రింద పడవేశారు.

దిగ్విజయం గబాలున రెండు గన్ లను అందుకున్నాడు. సైనికులను వురిమి చూస్తూ నిలబడ్డాడు. "అందరూ ఇలా రండి" గర్జించాడు దిగ్విజయం. సైనికులు అదురుబెదురులతో ఒక మూలగా చేరారు.

"మీలో ఒకరు ముందుకు రండి! అందర్నీ బంధించండి" యువరాజ్ వురుముతూ చెప్పాడు.

భయపడిన సైనికులలో ఎవరో ఒకరు ముందుకువచ్చి బంధించడం ప్రారంభమయింది. దిగ్విజయం, యువరాజ్ లు కల్సి, అందర్నీ బంధించారు.

యువరాజ్ లెఫ్టినెంట్ లా తయారయ్యాడు. దిగ్విజయం అచ్చగా ఒక సైనికాధికారిలా మారాడు.

ఇక ఆ శిబిరం నుండి బయట పడాలి. ఎలా? బయట చాలామంది వ్యక్తులున్నారు. బంధించివున్న సైనికులను చూస్తే విషయాన్ని తెల్సుకుంటారు. ప్రమాదం!

ప్రవాహంలావున్న సైనికుల నుండి బయటపడుతామన్న నమ్మకం లేదు. కానీ గత్యంతరం లేదు. యువరాజ్ దిగ్విజయాన్ని వెంటబెట్టుకుని బయటకు వచ్చాడు.

బయటవున్న కొందరధికారులు యువరాజ్ దిగ్విజయాలను చూసారు. కాని అనుమానించలేదు!!

యువరాజ్ దిగ్విజయాలు గబగబ నడుస్తున్నారు.

క్రీగంట యువరాజ్ వెనుకవున్న స్థావరాన్ని చూశాడు. అక్కడున్న సైనికులు లోపలకు ప్రవేశిస్తున్నారు.

యువరాజ్ గుండెలు వేగంగా కొట్టుకున్నవి. దిగ్విజయం భయభ్రాంతుడైపోతున్నాడు. వారిరువురు యింకా తొందరగా నడిచారు. సైనిక వాహనాల రాకపోకలకు అనువుగా ఆ ప్రాంతంలో రోడ్డు నిర్మించారు.

రోడ్డుమీదనే కొంతదూరం నడిచారు.

ప్రక్క ఒక మిలటరీ జీప్ ఆగివుంది. జీపులో యెవరూ లేరు. జీపుకు అల్లంత దూరంలో గిడ్డంగిలాగుంది. ఆ గిడ్డంగిలో ఏముందో అంతు పట్టలేదు.

జీపువద్దకు నడిచారు. జీపు ప్రక్కనే నిలబడి గిడ్డంగి వైపు చూసాడు. దాని నిండా మందుగుండు సామగ్రివుంది. అక్కడక్కడ టాంకులు, మోర్టారులు, రాకెట్ల ప్రయోగ యంత్రాలు కనబడుతున్నవి.

తను జీపులోకి ఎక్కాడు. స్టార్ట్ చేశాడు. ముందుకు పురికించాడు. రోడ్డుమీదకు రాగానే దిగ్విజయం ఎక్కి కూర్చున్నాడు. జీపు వేగాన్నందుకుంది!

అదే సమయంలో జీపు వెనుక కొన్ని మిలటరీ ట్రక్కులు దూసుకురావడం యువరాజ్ గమనించాడు.

"ఇప్పుడెక్కడకు వెళ్ళుతారు? వెనుక ట్రక్కులు తరుముకు వస్తున్నవి. వైర్‌లెస్‌లో పైనవున్న అధికారులకు తెలియజేశారంటే మనం తప్పుకోవడం అసాధ్యం!" ఖంగారుగా చెప్పాడు దిగ్విజయం.

యువరాజ్ మౌనంగా జీపుని తోలుతున్నాడు. అది అంతా అడవి ప్రదేశం. రోడ్ చాలాబాగుంది. జీప్ పురకలు తీస్తూ పరుగెత్తుతూంది.

ఎదురుగా మరో రెండు జీపులు వస్తున్నవి. వెనుకకు చూశాడు యువరాజ్. ట్రక్కులు తరుముకు వస్తున్నవి.

"యువరాజ్ గారూ! ఇది సైనికులున్న ప్రదేశం. మనం తప్పించుకోవడం కష్టం!'' చెప్పాడు దిగ్విజయం.

"నాకూ తెలుసు. మన శాయశక్తులా ప్రయత్నిద్దాం. మీరు ముందు దిగండి!'' అనంటూ యువరాజ్ బ్రేక్ నొక్కాడు. కీచుమంటూ జీపాగింది. ఆగిందేతడవు యువరాజ్ దిగ్విజయాలు దిగి—రోడ్డు కడ్డంగా, పడి పరుగులు తీయడం ప్రారంభించారు.

అదంతా అడవి ప్రదేశం! ముళ్ళపొదలలోను, మెరక పల్లాలతోను నిండి వుంది. వారిద్దరూ లెక్క చేయడం లేదు. క్రిందామీదా పడుతూ లేస్తూ పరుగెత్తుతున్నారు.

వెనక సైనికులు తరుముకుంటూ వస్తున్నారు.

ఇద్దరూ చాలాదూరం పరుగెత్తారు. అదృష్టం బాగుండటం మూలంగా ఎవరూ తటస పడలేదు. చాలాదూరం పరుగెత్తాక సైనిక విమానాశ్రయం కళ్ళపడింది!

వరుసగా విమానాలు ఆగివున్నవి. సూర్యాస్తమానం అయిపోయింది. చీకటి అలుముకుంటూంది. యువరాజ్ దిగ్విజయం తచ్చాడుతూ—దాగుతూ నక్కుతూ విమానాల వైపు నడిచారు. విమానాలవద్ద కొందరు సైనికులు కాపలా వున్నారు. ఎటు నడిచినా శత్రువుల కళ్ళపడవచ్చు.

అంతలో తరుముకుంటూ వచ్చిన సైనికులు విమానాశ్రయంలో గాలింపు చర్యలు సాగిస్తున్నారు.

యువరాజ్ దిగ్విజయానికి ఏదో సైగ చేస్తూ ఆ మైదానంలో బోర్లకిలా పడుకున్నాడు. దిగ్విజయమూ పడుకున్నాడు. పడుకున్నిద్దరు ప్రాకుతూ ముందుకు బయలుదేరారు. ఓపికగా, శ్రమ అనుకోకుండా ప్రాకుతూన్నారు.

విమానాలు దగ్గరవుతున్నవి. ఆ ఇద్దరి గుండెలు గడగడలాడిపోతున్నవి. మెల్లగా దేకుతూ ఒక విమానంవద్దకు చేరుకున్నారు.

అక్కడ ఇద్దరు కాపలా కాయు సైనికులున్నారు.

ఆలస్యం చేయలేదు. దిగ్విజయం, యువరాజులు బెబ్బులుల్లా ఉరికారు. ఆ సైనికులను క్రింద పడగొట్టి ఒక విమానంలోకి ఎక్కేశారు. అది ఫాంటమ్ విమానం!!

యువరాజ్ విమానాన్ని స్టార్ట్ చేశాడు. స్టార్ట్ కాగానే ముందుకు పరుగులు తీసింది. పైకెగిరింది. గగనంలో దూసుకెళ్ళడం ప్రారంభించింది.

వెనుక చాలా విమానాలు తరుముక వస్తున్నవి. ఇపుడు తరుముకొచ్చే విమానాలు వదిలిపెట్టవు. ఎలా వెళ్ళాలి? విమానాన్ని ఏ వైపు నడపాలి?

గబగబ మాప్ ని పరికించి చూశాడు. అంతే, గుండెలు ధమధమలాడిపోయాయి. ఆ విమానం ఇక కొద్ది సేపటికి ఆ వేగంతో వెళ్ళితే రష్యా గగనంలోకి ప్రవేశిస్తుంది!!

ఏం చేయాలి? యువరాజ్ కు ముచ్చెమటలు పట్టుతున్నై. విమానాన్ని యిటు తిప్పితే తరుముకొచ్చే విమానాలు నిర్దాక్షిణ్యంగా బాంబులు ప్రేల్చుతాయి. అటు వెళ్ళితే రష్యన్లు చైనా విమానం అని తెల్సుకుని పేల్చేస్తారు.

విమానం హోరుపెట్టుతూ వెళ్తూంది. రష్యా గగనంలోకి జొరబడబోతూంది. యువరాజ్ తల్లడిల్లిపోతున్నాడు. రష్యన్లు తనున్న విమానాన్ని పేల్చేస్తారు.

యువరాజ్ తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

విమానం దూసుకు వెళ్ళుతూంది.

తన విమానాన్ని వీలైనంత ఎత్తులోకి పోనిచ్చాడు. ఆ విమానం మేఘాలలోకి జొరబడింది.

రష్యా విధ్వంసినులు ప్రేలడం లీలగా తెలుస్తున్నవి. విమానం ప్రమాదంనుండి తప్పించుకుంటుంది. రష్యా సేనలు గుర్తించాయని యువరాజ్ గ్రహించాడు. ఇక రష్యన్లు తన విమానాన్ని తప్పక కూల్చేస్తారు. గండంనుండి

బయట పడడం ఎలా? యువరాజ్ వున్న విమానం సోవియట్ యూనియన్ భూభాగంమీద ఆకాశంలో ఎగురుతూంది. సేనలు చైనా విమానం గగనంలోకి చొచ్చుకొచ్చిందని శతఘ్నులను పేల్చుతున్నారు.

ఇక తప్పించుకోవడం అసాధ్యమైన పని! విమానం కూలిపోతుంది. కూలిపోకముందే తప్పించుకోవాలి.

"యువరాజ్ గారూ! ఎంతటి ప్రమాదంలోకి జారబడ్డారు! రష్యా ఒక అగ్రరాజ్యం! ప్రతి రంగంలోను పురోభివృద్ధి సాధించింది. మన విమానాన్ని కూల్చడం వాళ్ళకు ఓ లెక్క కాదు," భయంతో చెప్పాడు దిగ్విజయం.

"మిస్టర్ దిగ్విజయం! పారామాట్లు అందుకోండి," చెప్పాడు యువరాజ్. దిగ్విజయం అయోమయంగా గాలి గుమ్మటాలను అందుకున్నాడు. ఇద్దరూ చకచక నడుముకు కట్టుకున్నారు. గబగబ డోర్ వద్దకు పరుగెత్తారు. విమానం కొన్ని వేల అడుగుల ఎత్తున ఎగురుతూంది.

అంతలో వారున్న విమానం ఒక్క వూపు వూపింది. అదిరిపోయింది. అటు యిటు తూలిపోయింది. ఆ వేగంలో విమానం పల్టీలు కొట్టబోతూంది. ఇద్దరూ ఖంగారుపడ్డారు. రష్యన్లు గురి తప్పకుండా పేల్చారు. విమానం దెబ్బ తిన్నది.

"క్విక్, క్విక్" అనరుస్తూ యువరాజ్ బయటకు దుమికేశాడు.

విమానం మంటలతో భయంకరంగా దర్శనమిస్తూ, పల్టీలు కొట్టుతూ కూలిపోతూంది. ఆ మంటలు ఆకాశంలో అతిభయంకరంగా వున్నవి. ధగస్మాయనంగా విమానం మండిపోతూ కూలిపోతూంది.

యువరాజ్ దిగ్విజయంవున్న పారామాట్ లు దిగుతూన్నవి. నేలమీదకు చేరుకున్నవి. నేలమీదకు దిగగానే

రష్యా సైనికులు వారిని చుట్టుముట్టారు.

16

యువరాజ్ దిగ్విజయం కెదురుగా అయిదారుగురు వైమానిక దళాధికారులు నిలబడ్డారు. యువరాజ్ గుండెలు గుభేలుమంటున్నవి. వాళ్ళేం అడుగుతారో, ఎలా సమాధాన మివ్వాలో వూహ కందడంలేదు. దిగ్విజయం ముఖం కాంతివిహీనంగా వుంది.

"ఎవరు మీరు?" అడిగారు.

ఎవరయింది తెల్సి అడిగారా? తెలియక అడిగారా? యువరాజ్ కు ఆశ్చర్యమేసింది. తాము చైనా భూభాగం నుండి, ఒక చైనా విమానంలో వచ్చాము గనక తాము వారి దృష్టిలో చైనీయులు! మరెందుకు అడిగారు?

"భారతీయులం! నేను డిటెక్టివ్ ని! పేరు యువరాజ్!!" తొణకక గంభీరంగా చెప్పాడు యువరాజ్.

"చైనాలోనుండి మా దేశంలోకి ఎందుకొచ్చారు?" కటువుగా అడిగాడు.

యువరాజ్ పూసగ్రుచ్చినట్లు తనెందుకు చైనా వచ్చింది, చైనాలో తను చూచినది, తెల్సుకున్నది-ఎలా బయటపడి వచ్చింది, వివరంగా చకచక చెప్పేశాడు. దిగ్విజయంకూడా తమ నిస్సహాయతను తెలియబరచాడు.

"మీరు చెప్పింది నమ్మడం ఎలా?"

"మా విషయం భారత ప్రభుత్వం మీ ప్రభుత్వానికి తెలియపరచి వుండాలి. గనక మీరు భారత రాయబారికి ఫోన్ చేసి కనుక్కోండి" అని చెప్పాడు యువరాజ్.

"అలాగే కనుక్కొంటాం! మీరు ఇలాగే వుండాలి. మాకు తగినవ రమానం, ఆధారాలు అందేవరకు ఇక్కడే వుండాలి" చెప్పాడు సోవియట్ ఎయిర్ మార్షల్.

వెంటనే మాస్కోలో వున్న భారత రాయబారికి

ట్రంక్ కాల్ చేశారు.

ఫోన్ మ్రోగింది. ఎయిర్ మార్షల్ రిసీవ్ చేసు కున్నాడు. ఫోన్‌లో చాలాసేపు విన్నాడు. యువరాజ్ గుండెలు దడదడ లాడుతున్నవి. ఎయిర్ మార్షల్ రిసీవర్ని పెట్టేశాడు. యువరాజ్‌ని చూశాడు.

"వెరీసారీ మిస్టర్ యువరాజ్! పొరబాటుకు చింతి స్తున్నాం" అన్నాడు. స్వహస్తాలతో ఆయన యువ రాజ్‌ని, దిగ్విజయాన్ని బంధాలనుండి విడిపించాడు. ఇరువురికి షేక్‌హాండ్ యిచ్చాడు.

"మీ ప్రభుత్వం, మా ప్రభుత్వానికి మీరన్నట్టు వార్తను పంపివుంది. మీరు వస్తే తగిన వసతులను కల్పించవలసినదిగా మా దేశ నాయకులు ఆదేశించి వున్నారు. మీ అసిస్టెంట్ సూరికూడా భారత రాయ బార కార్యాలయంకు సురక్షితంగా చేరుకున్నాడట" చెప్పాడు ఎయిర్ మార్షల్. ఒక అధికారిని పిలిచి వారిని మాస్కో పంపడానికి తగిన ఏర్పాట్లు వెంటనే చేయవలసిందిగా ఆదేశించాడు.

యువరాజ్ దిగ్విజయంల కళ్లు ఆనందంతో మెరిశాయి.

—:ఐపోయింది:—